




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:06 సంచిక :37 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 15 - అక్టోంబర్ - 2025


## మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్.. అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగుబాటు..



పోలీసులకు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు వేణుగోపాల్ రావు

ఆయనతో పాటు మరో 60 మంది కూడా లొంగుబాటు

మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసుల ఎదుట హాజరు

పార్టీ విధానాలతో విభేదాల వల్లే ఈ నిర్ణయమని సమాచారం

దివంగత నేత కిషన్‌జీకి వేణుగోపాల్ స్వయానా సోదరుడు

2లో

# హాస్టళ్లకు రూ.60 కోట్లు విడుదల!

## సంక్షేమ హాస్టళ్లలో మార్పులకు శ్రీకారం

# సీఎం రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం!

- ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్ల అత్యవసర పనుల కోసం రూ.60 కోట్లు తక్షణమే మంజూరు.
- విద్యార్థులకు పోషకాహారం అందేలా, నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రత్యేక యాప్, కేలరీల లెక్క తప్పనిసరి.
- విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణకు హాస్టళ్లను ఆసుపత్రులతో అనుసంధానంచి 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా హాట్‌లైన్ ఏర్పాటుకు ఆదేశం.
- సిబ్బంది, విద్యార్థులకు ముఖ గుర్తింపు హాస్టళ్ల సమాచారం ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశం



: బీసీ, ఎస్సీ , ఎస్టీ , మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో అత్యవసర పనులకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి రూ. 60 కోట్లు కేటాయించింది. ఈ నిధులను హాస్టళ్లలో డైట్ ఛార్జీలు, తాత్కాలిక సిబ్బంది జీతాల విడుదల, హాస్టళ్లలో మోటార్ల మరమ్మతులు, ఇతర అత్యవసర పనులకు వాటిని వినియోగించుకునే వెసులుబాటు కలిగించింది. హాస్టళ్లకు కేటాయించిన నిధుల చెక్కులను మిగతా..2లో

## బీహార్ ఎన్నికలు... 71 మందితో తొలి జాబితా ప్రకటించిన బీజేపీ... బరిలో డిప్యూటీ సీఎంలు




- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితా
- 71 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించిన కమలం పార్టీ
- బరిలో ఇద్దరు ప్రస్తుత, ఇద్దరు మాజీ ఉప ముఖ్యమంత్రులు
- మాజీ ఎంపీలు రామ్ కృపాల్ యాదవ్, సునీల్ పింటూలకు టికెట్లు
- ప్రభుత్వాన్ని కాపాడిన కాంగ్రెస్ మాజీ నేతకు బహుమతి
- అనుభవం, కొత్తవారికి జాబితాలో సమ ప్రాధాన్యం

## విశాఖలో గూగుల్ ఏఐ సెంటర్... సుందర్ పిచాయ్ పోస్టుకు బదులిచ్చిన ప్రధాని మోదీ

- విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు
- సుమారు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి
- భారత్‌లో ఇదే గూగుల్ అతిపెద్ద పెట్టుబడి
- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం
- 'వికసిత భారత్'కు ఇది ఊతమిస్తుందన్న ప్రధాని
- అదానీకానెక్స్, ఎయిర్‌టెల్‌తో కలిసి నిర్మాణం



ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో టెక్ దిగ్గజం గూగుల్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది 'వికసిత భారత్' నిర్మాణ దార్శనికతకు అనుగుణంగా ఉందని ఆయన అన్నారు.

2లో

## బీహార్ కూటమిలో ముదిరిన సంక్షోభం.. సీట్ల పంపకాలపై కాంగ్రెస్, ఆర్జేడీ మధ్య ప్రతిష్ఠంభన

61 సీట్లు కావాలని పట్టుబడుతున్న కాంగ్రెస్

పట్టువిడుపులకు ససేమిరా అంటున్న తేజస్వి యాదవ్

ఢిల్లీలో ఇరు పార్టీల నేతల మధ్య విఫలమైన చర్చలు

అభ్యర్థులకు పార్టీ గుర్తులు ఇచ్చి వెనక్కి తీసుకున్న ఆర్జేడీ

తేజస్వితోనే తేల్చుకోవాలని రాష్ట్ర నేతలకు ఖర్గే సూచన



బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్, రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) కూటమిలో సీట్ల పంపకాల వివాదం తారస్థాయికి చేరింది. ఇరు పార్టీలు తమ పట్టు వీడకపోవడంతో చర్చలు పూర్తిగా స్తంభించాయి. ఈ పరిణామాల మధ్య ఆర్జేడీ అధినేత మిగతా..2లో

## విశాఖలో గిగావాట్ స్కేల్ సామర్థ్యంతో గూగుల్ ఏఐ హబ్... సుందర్ పిచాయ్ కీలక ప్రకటన

2



విశాఖపట్నంలో గూగుల్ మొట్టమొదటి ఏఐ హబ్ ఏర్పాటు

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అధికారికంగా వెల్లడి

కొత్తగా అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన వసతులు

భారత్‌లో ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడమే లక్ష్యం

## సముద్రంలో అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం.. నౌకలపై ప్రత్యేక ఛార్జీ వసూలు

2



పరస్పరం ప్రత్యేక ఛార్జీ వసూలు చేస్తున్న ఇరుదేశాలు

అమెరికా జెండాతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీని వసూలు చేస్తామన్న చైనా

చైనా నిర్మించిన నౌకలకు ప్రత్యేక మినహాయింపు ఉంటుందని వెల్లడి

## పాకిస్థాన్ మరోసారి దాడికి ప్రయత్నం చేయవచ్చు: లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్

2



పహల్గామ్ తరహా దాడికి ప్రయత్నించవచ్చన్న కటియార్

భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వస్తుందని స్పష్టీకరణ

పాకిస్థాన్ తన బుద్ధిని మార్చుకోవడం లేదన్న కటియార్

## టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదొక చారిత్రక రోజు

2



- విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు
- 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం
- దేశానికి డేటా సెంటర్లు కొత్త రిఫైనరీల వంటివని మంత్రి లోకేశ్ వ్యాఖ్య
- సముద్రగర్భ కేబుల్ ద్వారా ఆసియా దేశాలతో విశాఖ అనుసంధానం
- వికసిత భారత్ లక్ష్య సాధనలో ఇదొక ముందడుగు అన్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

# ఏపీలో 'గూగుల్ ఏఐ హబ్'..

## చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం

విశాఖలో గూగుల్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు

రూ.88,628 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనున్న టెక్ దిగ్గజం

ఏపీ ప్రభుత్వంతో ఢిల్లీలో అవగాహన ఒప్పందం

1.88 లక్షల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అంచనా

భారత్‌లోనే తొలి 'గూగుల్ ఏఐ హబ్' విశాఖలో ప్రారంభం

సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందాల మార్పిడి



అమరావతి : ఏపీని టెక్నాలజీ హబ్‌గా మార్చే ప్రయత్నాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక ముందడుగు వేసింది. టెక్ దిగ్గజం గూగుల్.. విశాఖపట్నంలో 1 గిగావాట్ సామర్థ్యంతో హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో మిగతా..2లో

### ఐదేళ్లలో రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడి... విశాఖ ఏఐ హబ్ పై గూగుల్ కీలక ప్రకటన



- విశాఖలో భారీ ఏఐ హబ్ ఏర్పాటుకు గూగుల్ ఒప్పందం
- ఐదేళ్లలో రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడికి ప్రణాళిక
- అమెరికా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద గూగుల్ కేంద్రం
- ప్రపంచాన్ని కనెక్ట్ చేసేలా సముద్రగర్భ కేబుల్ నెట్‌వర్క్
- విశాఖను గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా మార్చడమే లక్ష్యం
- ఢిల్లీలో సీఎం చంద్రబాబు సమక్షంలో చారిత్రక ఒప్పందం

## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




2లో

- పల్లె పండగ 2.0 కార్యక్రమంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష
- ఏపీ గ్రామీణ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం
- తొలి దశ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచన
- మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు కీలక దిశానిర్దేశం

ఆంధ్రప్రదేశ్ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమానికి పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని మిగతా..2లో

## విశాఖలో గిగావాట్ స్కేల్ సామర్థ్యంతో గూగుల్ ఏఐ హబ్... సుందర్ పిచాయ్ కీలక ప్రకటన

టెక్నాలజీ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్‌కు, ముఖ్యంగా విశాఖపట్నానికి భారీ గుర్తింపు లభించనుంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్, తమ మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌ను విశాఖలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దీనిపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియాలో స్పందించారు. భారతదేశంలో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కీలక ముందడుగు వేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సుందర్ పిచాయ్, "విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న గూగుల్ తొలి ఏఐ హబ్ ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీతో పంచుకోవడం చాలా సంతోషంగా అనిపించింది. ఇవాళ జరిగింది ఒక చారిత్రాత్మక పరిణామం" అని పేర్కొన్నారు. ఈ హబ్ కేవలం ఒక కార్యాలయంగా కాకుండా, అత్యంత శక్తివంతమైన సాంకేతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుందని వివరించారు. ఈ ఏఐ హబ్ ద్వారా గిగావాట్ స్థాయి కంప్యూటింగ్ సామర్థ్యం, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన మౌలిక సదుపాయాలను ఒకేచోట అనుసంధానించనున్నట్లు సుందర్ పిచాయ్ తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా గూగుల్ తమ అత్యాధునిక టెక్నాలజీని భారతీయ సంస్థలకు, వినియోగదారులకు మరింత చేరువ చేస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడంతో పాటు, ఆర్థిక వృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గూగుల్ తీసుకున్న ఈ నిర్ణయంతో విశాఖ నగరం గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో కీలక స్థానాన్ని సంపాదించుకోనుంది.

## సముద్రంలో అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం.. నౌకలపై ప్రత్యేక ఛార్జీ వసూలు

అమెరికా - చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదురుతోంది. తాజాగా, ఇరుదేశాలు నౌకలపై పరస్పరం ప్రత్యేక ఫీజులను ప్రకటించాయి. అమెరికా యాజమాన్యంలోని నౌకలు, అమెరికా నిర్వహించే లేదా ఆ దేశపు జెండాలతో వచ్చే ఓడలపై ప్రత్యేక ఛార్జీని వసూలు చేయనున్నట్లు చైనా ప్రకటించింది. చైనాలో నిర్మించిన నౌకలకు మాత్రం ఈ ఛార్జీ నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది. ఇదివరకే అమెరికా కూడా చైనా నౌకలపై ప్రత్యేక ఫీజును వసూలు చేస్తోంది. అమెరికా విధిస్తున్న అదనపు సుంకాలపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందించింది. వాణిజ్య యుద్ధం, టారిఫ్‌ల అంశంపై తమ వైఖరి స్థిరంగా ఉందని, అమెరికా ఈ తరహా యుద్ధం కోరుకుంటే తాము చివరి వరకు పోరాడుతామని పేర్కొంది. ఒకవేళ చర్చలు జరపడానికి సిద్ధమైతే, అందుకు తమ తలుపులు తెరిచే ఉన్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి తెలిపారు.

## పాకిస్థాన్ మరోసారి దాడికి ప్రయత్నం చేయవచ్చు: లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్

పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నించే అవకాశం ఉందని వెస్ట్రర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ తరహాలో పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నిస్తే భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టిగా బదులిచ్చినప్పటికీ పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు.పాకిస్థాన్ ప్రతి కదలికపై దృష్టి సారించామని మనోజ్ కుమార్ వెల్లడించారు. ఈసారి అలాంటి దుశ్చర్యకు పాల్పడితే మనం ఇచ్చే సమాధానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి గట్టి గుణపాఠం చెబుతామని భారత సైన్యం గత నెలలోనే స్పష్టం చేసింది.ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌కు సమీపంలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన విషయం తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యాటకులను అతి సమీపం నుంచి కాల్చి చంపారు. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత భారత్ పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాద నిర్మూలనకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది.

## విశాఖలో గూగుల్ ఏఐ సెంటర్... సుందర్ పిచాయ్ పోస్టుకు బదులిచ్చిన ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాజెక్టుపై గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో చేసిన పోస్టుకు ప్రధాని మోదీ మంగళవారం బదులిచ్చారు."చైతన్యవంతమైన నగరం విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ప్రారంభించడం పట్ల చాలా సంతోషంగా ఉంది" అని ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. గిగావాట్-స్థాయి డేటా సెంటర్ మౌలిక సదుపాయాలతో కూడిన ఈ భారీ పెట్టుబడి, సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో శక్తివంతమైన చోదకశక్తిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది 'అందరికీ ఏఐ'ని అందిస్తుందని, పౌరులకు అత్యాధునిక సాధనాలను అందుబాటులోకి తెస్తుందని తెలిపారు. తద్వారా మన డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతమై, ప్రపంచ టెక్నాలజీ లీడర్‌గా భారత్ స్థానం సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ అన్నారు.అంతకుముందు, ప్రధాని మోదీతో మాట్లాడటం గొప్ప అనుభూతినిచ్చిందని సుందర్ పిచాయ్ తెలిపారు. "విశాఖపట్నంలో గూగుల్ మొట్టమొదటి ఏఐ హబ్ ఏర్పాటు ప్రణాళికలను ఆయనతో పంచుకున్నాం. ఇది ఒక చరిత్రాత్మక అభివృద్ధి" అని పిచాయ్ పేర్కొన్నారు. ఈ హబ్‌లో గిగావాట్-స్థాయి కంప్యూట్ సామర్థ్యం, కొత్త అంతర్జాతీయ సబ్‌సీ గేట్‌వే, భారీ ఇంధన మౌలిక సదుపాయాలు ఉంటాయని ఆయన వివరించారు. దీని ద్వారా తమ అత్యాధునిక టెక్నాలజీని భారతీయ సంస్థలకు, వినియోగదారులకు అందించి, దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం గూగుల్ రాబోయే ఐదేళ్లలో (2026-2030) సుమారు 15 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనుంది. భారత్‌లో గూగుల్ పెడుతున్న అతిపెద్ద పెట్టుబడి ఇదే కావడం విశేషం. అదానీకానెక్స్, ఎయిర్‌టెల్ వంటి ప్రముఖ భాగస్వాములతో కలిసి ఈ డేటా సెంటర్ క్యాంపస్‌ను నిర్మించనున్నారు. ఢిల్లీలో జరిగిన 'భారత్ ఏఐ శక్తి' కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. విశాఖలో ఏర్పాటు చేయబోయే ఈ ఏఐ హబ్, భారతదేశ డిజిటల్ భవిష్యత్తులో ఒక మైలురాయి లాంటిదని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ అన్నారు.

## బీహార్ కూటమిలో ముదిరిన సంక్షోభం.. సీట్ల పంపకాలపై కాంగ్రెస్, ఆర్జేడీ మధ్య ప్రతిష్ఠంభన

మొదటి పేజీ తరువాయి

లాలూ ప్రసాద్ యాదవ్ కొందరు అభ్యర్థులకు పార్టీ గుర్తులు పంపిణీ చేసి, అర్ధరాత్రి వాటిని వెనక్కి తీసుకోవడం తీవ్ర గందరగోళానికి దారితీసింది. సీట్ల సర్దుబాటుపై ఢిల్లీలో ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేతల మధ్య జరిగిన కీలక సమావేశం ఎలాంటి పరిష్కారం లేకుండానే ముగిసింది. ఈ పరిస్థితుల్లో తేజస్వితో ముందుకు వెళ్లేందుకు తేజస్వి కాంగ్రెస్ నేతలకు స్పష్టం చేసినట్లు సమాచారం. తమకు 61 నుంచి 63 స్థానాలు కేటాయించాలని, ముఖ్యంగా కహల్‌గావ్, నర్కటియాగంజ్, వసాలీగంజ్ వంటి కీలక స్థానాలను వదులుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ తేల్చిచెప్పింది. కాంగ్రెస్ కోరినన్ని సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ అంగీకరించినా, ఆ నిర్దిష్ట నియోజకవర్గాలను వదులుకునేందుకు ససేమిరా అంటోంది. ఈ నేపథ్యంలోనే 'గట్టిగా బేరసారాలు చేయండి' అని రాహుల్ గాంధీ తమ పార్టీ నేతలకు సూచించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ చర్చల అనంతరం తేజస్వి యాదవ్.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేదా రాహుల్ గాంధీతో భేటీ కాకుండానే పాట్నాకు తిరుగుపయనం కావడం వివాదాన్ని మరింత తీవ్రం చేసింది. ఆయన పాట్నాకు చేరుకున్న వెంటనే, అప్పటికే సింబల్స్ అందుకున్న ఆర్జేడీ అభ్యర్థులను అర్ధరాత్రి వెనక్కి పిలిపించి వాటిని తిరిగి తీసుకోవడం కలకలం రేపింది. ఆర్జేడీ ఏకపక్ష వైఖరిపై కాంగ్రెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మరోవైపు, కూటమిలోని వికాశీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) అధినేత ముఖేశ్ సహానీ తీరు కూడా తలనొప్పిగా మారింది. ఆయన సమ్మదిగన వృత్తి కాదని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. ఇప్పటికే తమకు చెందిన 10 స్థానాల్లో సహానీ తమ అభ్యర్థులకు సింబల్స్ ఇచ్చి గందరగోళం సృష్టిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ వివాదంలో జోక్యం చేసుకోవాలని బీహార్ కాంగ్రెస్ నేతలు ఖర్గేను కోరగా, మంగళవారంలోగా తేజస్వి యాదవ్‌తో నేరుగా చర్చించి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. కాగా, 2020 ఎన్నికల్లో కాంగ్రెస్ 70 స్థానాల్లో పోటీ చేసి 19 గెలుపొందగా, 75 సీట్లతో ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీకి నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనుండగా నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి




ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవంతమయ్యేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజినీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

# హాస్టళ్లకు రూ.60 కోట్లు విడుదల! సంక్షేమ హాస్టళ్లలో మార్పులకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆయా శాఖల సీనియర్ అధికారులకు ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ గృహాలు, విద్యా సంస్థలపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు, బోధన , బోధనేతర సిబ్బంది ముఖ గుర్తింపుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. పూర్తి స్థాయి డేటా... జవాబుదారీతనం ఉండాలని ఆయన అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను తెలుసుకునేందుకు యాప్‌ను ఉపయోగించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. విద్యార్థులకు విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన నాణ్యమైన, పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని... దాంతో వారికి లభించే కేలరీలను తెలుసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే యూనిఫాంలు, పుస్తకాలు సకాలంలో సక్రమంగా అందేలా సీనియర్ అధికారులు చూసుకోవాలని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులు నిర్ధారించాలని సీఎం సూచించారు. హాస్టళ్లలో ఉన్న సౌకర్యాలు, ఇతర వసతులు, వాటి నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు డాష్‌బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలని సీఎం ఆదేశించారు. హాస్టళ్లలోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ , ప్రైవేట్ వైద్య కళాశాలలు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు , ఏరియా ఆసుపత్రులను హాస్టళ్లతో అనుసంధానించాలని సీఎం సూచించారు. హాస్టళ్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, అత్యవసర సమయాల్లో వైద్యులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు తరచూ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చూడాలని సీఎం ఆదేశించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టళ్లకు స్కాలర్‌షిప్‌లు , సిబ్బంది జీతాలు , డైట్ ఛార్జీలు , నిర్వాహణ ఖర్చులు , ఇతర ఖర్చులు, బకాయిల చెల్లింపు, హాస్టళ్ల నిర్వాహణకు అయ్యే నెలవారీ ఖర్చులు, బకాయిల చెల్లింపుకు అవసరమైన మొత్తానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్‌లను ఆదేశించారు. హాస్టళ్ల కోసం కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి నిధులను సమీకరించాలని, వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 24 గంటలూ ఆన్‌లైన్‌లో వైద్యులు అందుబాటులో ఉండేలా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి ఎస్ టెక్‌ను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. హాస్టల్ విద్యార్థులకు అందించే సేవలను సోషల్ మీడియా ద్వారా తెలియజేయాలని, ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాన్ని అడ్డుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. వీటన్నింటికీ అవసరమైన యాప్‌లను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమీక్షకు ముందు సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ హాస్టళ్లలోని పరిస్థితులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్షలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యాలయాల శాఖల అధికారులు జ్యోతి బుద్ధప్రకాష్ జ్యోతి , బి. షఫియుల్లా, అనితా రామచంద్రన్, క్షితిజ, నిర్మల క్రాంతి వెస్లీ, కృష్ణ ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 'గూగుల్ ఏఐ హబ్'.. చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ఒప్పందం

మొదటి పేజీ తరువాయి



మంగళవారం ఢిల్లీలో ఒక కీలక అవగాహన ఒప్పందం (ఎమ్ఓయూ) కుదుర్చుకుంది. తాజ్‌మాన్‌సింగ్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ హాజరయ్యారు.ఈ ఒప్పందం ద్వారా గూగుల్ సుమారు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.88,628 కోట్లు) పెట్టుబడి పెట్టనుంది. 'గూగుల్ ఏఐ హబ్' పేరుతో ఏర్పాటయ్యే ఈ కేంద్రం, భారతదేశంలోనే మొట్టమొదటి కృత్రిమ మేధస్సు కేంద్రంగా నిలవనుంది. అమెరికా వెలుపల గూగుల్ నిర్మిస్తున్న అతిపెద్ద డేటా సెంటర్ కూడా ఇదే కావడం విశేషం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే తదితరులు పాల్గొన్నారు.

**లక్షల ఉద్యోగాలు.. రాష్ట్రానికి ఆదాయం**

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతం లభించనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2028-2032 మధ్య కాలంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా రూ.10,518 కోట్లు అదనంగా సమకూరవచ్చని భావిస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 1,88,220 ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ డేటా సెంటర్ రాకతో విశాఖ నగరం పూర్తిస్థాయి 'ఏఐ సిటీ'గా రూపాంతరం చెందనుంది.గతేడాది అక్టోబర్‌లో మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన సందర్భంగా గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తో జరిపిన చర్చలే ఈ ఒప్పందానికి పునాది వేశాయి. ఈ డేటా సెంటర్‌తో పాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, టెలికమ్యూనికేషన్స్ వంటి అనుబంధ రంగాల అభివృద్ధికి కూడా మార్గం సుగమం అవుతుంది. దీని ద్వారా రాష్ట్రానికి పన్నుల రూపంలో కొత్త ఆదాయ వనరులు ఏర్పడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

### ఐదేళ్లలో రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడి... విశాఖ ఏఐ హబ్ పై గూగుల్ కీలక ప్రకటన

ఏపీ రాష్ట్ర రూపురేఖలను మార్చే ఓ చరిత్రాత్మక ఒప్పందం కుదిరింది. టెక్నాలజీ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. రాబోయే ఐదేళ్లలో ఏకంగా 15 బిలియన్ డాలర్లు (సుమారు రూ.1,33,000 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. అమెరికా వెలుపల గూగుల్ నిర్మించబోయే అతిపెద్ద ఏఐ కేంద్రం ఇదే కావడం విశేషం. ఈ చరిత్రాత్మక ఒప్పందంపై ఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హోటల్‌లో ఏపీ ప్రభుత్వం, గూగుల్ ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పాటు గూగుల్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా థామస్ కురియన్ మాట్లాడుతూ... "భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారంతో విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో ఏఐ హబ్‌ను ప్రారంభిస్తున్నాం. భవిష్యత్తులో దీని సామర్థ్యాన్ని మరింత పెంచుతాం" అని తెలిపారు. ఈ హబ్ ద్వారా విశాఖపట్నాన్ని అంతర్జాతీయ స్థాయి కనెక్టివిటీ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసి, అంతర్జాతీయ నెట్‌వర్క్‌తో అనుసంధానించనున్నట్లు వివరించారు. ఈ కేంద్రంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లను (టీపీయూ) వాడతామని, ఇవి ఏఐ ప్రాసెసింగ్‌ను రెట్టింపు వేగాన్ని అందిస్తాయని కురియన్ పేర్కొన్నారు. గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జెమినీ వంటి ఎన్నో సేవలను ఇకపై భారత్ నుంచే ప్రపంచానికి అందించే అవకాశం కలుగుతుందన్నారు. "ఈ హబ్ ద్వారా కేవలం టెక్నాలజీని అందించడమే కాకుండా, స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ప్రపంచ స్థాయి ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దుతాం. 2047 వికసిత భారత్ లక్ష్యంలో ఇది మా భాగస్వామ్యం" అని ఆయన అన్నారు.

## టెక్ ప్రపంచంలో ఏపీకి ఇదొక చారిత్రక రోజు

ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ రంగంలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. టెక్ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ పరిణామం రాష్ట్ర భవిష్యత్తుకే కాకుండా, దేశ డిజిటల్ ప్రగతికి కూడా అత్యంత కీలకమని మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. టెక్ ప్రపంచంలో ఏపీకి ఇది ఒక చారిత్రక రోజని అభివర్ణించారు. ఇక, ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చినట్లు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... "డేటా సెంటర్లు దేశానికి కొత్త రిఫైనరీల వంటివి. విజనరీ నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో మరిన్ని ప్రాజెక్టులు ఏపీకి రానున్నాయి" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ రాకతో ఏపీ గ్లోబల్ టెక్ మ్యాప్‌పై తన స్థానాన్ని పదిలం చేసుకుంటుందని, డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో కొత్త అధ్యాయం మొదలైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రియల్ టైమ్ గవర్నెన్స్ వంటి సేవలకు గూగుల్ మరింత సహకారం అందించాలని కోరారు. కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, గూగుల్ నిర్ణయం దేశంలోని ప్రతి ఒక్కరి జీవితంలో మార్పు తీసుకువస్తుందన్నారు. "టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు దేశ ప్రగతికి కీలకం. కేంద్రం తీసుకొచ్చిన డేటా సెంటర్ పాలసీ వల్లే ఇలాంటి పెట్టుబడులు వస్తున్నాయి" అని వివరించారు. ఈ డేటా సెంటర్‌తో పాటు అంతర్జాతీయ కేబుల్ వ్యవస్థ ద్వారా విశాఖ నగరం దక్షిణాసియా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో అనుసంధానమవుతుందని తెలిపారు. మయన్మార్ మీదుగా ఈశాన్య రాష్ట్రాలకు కూడా కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు గూగుల్ సహకరించాలని ఆయన కోరారు. ఏఐ వల్ల ఉద్యోగాలపై నెలకొన్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారా టెక్ నిపుణులకు మరిన్ని అవకాశాలు వస్తాయని కేంద్రమంత్రి భరోసా ఇచ్చారు. మొత్తంగా, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో కీలక ముందడుగుగా నిలుస్తోంది.

## మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్.. అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగుబాటు..

మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది.. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు ఏ సోను ఆయుధాలు వీడారు.. మావోయిస్టు పార్టీలో అగ్రనేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్.. మహారాష్ట్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. 60 మంది మావోయిస్టులతో కలిసి మల్లోజుల వేణుగోపాల్ రావు పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో మల్లోజుల పోలీసులకు లొంగిపోయారు.. కాగా.. గతంలో కిషన్‌జీ పేరుతో మల్లోజుల వేణు సోదరుడు మల్లోజుల కోటేశ్వర రావు మావోయిస్టుపార్టీలో పనిచేశారు. కాగా.. అగ్రనేతగా ఎదిగిన మల్లోజుల వేణుగోపాల్ మావోయిస్టు పార్టీ ప్రస్తుత విధానాలపై అసంతృప్తిని వ్యక్తం చేస్తూ.. కొన్నిరోజుల కిందట లేఖ రాశారు. ఇది సంచలనంగా మారింది.. కాగా.. మావోయిస్టు పార్టీని వీడుతున్నట్టు కొన్నాళ్ల కిందటే మల్లోజుల లేఖ ఇచ్చారు.. పార్టీ లక్ష్యం గతి తప్పిందని పేర్కొంటూ కేడర్ కూడా బయటకు రావాలని సూచించారు. పొలిట్‌బ్యూరో మెంబర్‌గా సుదీర్ఘ కాలంపాటు మావోయిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన మల్లోజుల.. అనవసర త్యాగాలు ఇక వద్దంటూ ఆ 22 పేజీల లేఖలో పేర్కొన్నారు. ఆయుధాలు వీడాలన్న నిర్ణయాన్ని కేడర్‌కు క్లారిటీ ఇచ్చారు. అగ్రనేత ప్రకటనతో ఉద్యమంలో అప్పుడే అలజడి మొదలైంది. ఆ తర్వాత చాలా మంది మావోయిస్టులు ఆయుధాలు వీడి పోలీసులకు లొంగిపోయారు. వరుస ఎన్‌కౌంటర్లు.. ఈ ఘటనల్లో అగ్రనేతలు సహా.. కేడర్ పెద్ద సంఖ్యలో చనిపోవడం.. అలాగే.. మావోయిస్టులు భారీగా లొంగిపోతున్నారు.. ఈ క్రమంలోనే.. మల్లోజుల పోలీసుల ఎదుట లొంగిపోవడం.. ఇప్పుడు మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బగా పేర్కొంటున్నారు.

## బీహార్ ఎన్నికలు... 71 మందితో తొలి జాబితా ప్రకటించిన బీజేపీ... బరిలో డిప్యూటీ సీఎంలు




బీహార్ అసెంబ్లీ ఎన్నికలు-2025 సమీపిస్తున్న వేళ బీజేపీ ప్రచారంలో వేగం పెంచింది. ఎన్డీఏ కూటమిలో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చిన వెంటనే, మంగళవారం 71 మంది అభ్యర్థులతో కూడిన తమ తొలి జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో పలువురు ప్రముఖులు, కీలక నేతలకు చోటు కల్పించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రులుగా ఉన్న ఇద్దరు నేతలను బీజేపీ మళ్లీ ఎన్నికల బరిలోకి దింపింది. ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ముంగేర్ జిల్లాలోని తారాపూర్ నుంచి, మరో ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా లఖిసరాయ్ నుంచి పోటీ చేయనున్నారు. వీరితో పాటు ఇద్దరు మాజీ ఉప ముఖ్యమంత్రులు తార్‌కిషోర్ ప్రసాద్‌కు కతిహార్ నుంచి, రేణు దేవికి పశ్చిమ చంపారణ్ జిల్లాలోని బెత్తియా నుంచి టికెట్లు కేటాయించారు. ఈ జాబితాలో ఇద్దరు మాజీ ఎంపీలకు కూడా అవకాశం కల్పించడం గమనార్హం. రామ్ కృపాల్ యాదవ్‌ను పాట్నా జిల్లాలోని దానాపూర్ నుంచి, సునీల్ కుమార్ పింటూను సీతామర్హి నుంచి అభ్యర్థులుగా ప్రకటించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ సీట్ల పంపకాల్లో భాగంగా సీతామర్హి స్థానం జేడీయూకు వెళ్లడంతో పింటూ పోటీ చేయలేకపోయారు. అలాగే, అంతర్జాతీయ షూటర్, సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన శ్రేయసి సింగ్‌కు జముయి స్థానం నుంచి మరోసారి అవకాశం ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన సిద్ధార్థ్ సౌరవ్‌కు బిక్రమ్ నియోజకవర్గ టికెట్ కేటాయించారు. గతంలో నితీశ్ కుమార్ ప్రభుత్వం విశ్వాస పరీక్షను ఎదుర్కొన్నప్పుడు, ప్రభుత్వాన్ని కాపాడటంలో సౌరవ్ కీలక పాత్ర పోషించారు. ఆయనకు టికెట్ ఇవ్వడం ద్వారా పార్టీ విధేయతకు పట్టం కట్టినట్లు స్పష్టమవుతోంది.ఇక ఇతర ముఖ్య నేతలలో ఆరోగ్య శాఖ మంత్రి మంగళ్ పాండే సివాన్ నుంచి, పరిశ్రమల శాఖ మంత్రి నితీశ్ మిశ్రా ఝంఝార్‌పూర్ నుంచి పోటీ చేయనున్నారు. అనుభవజ్ఞులైన నేతలతో పాటు కొత్త ముఖాలకు కూడా ఈ జాబితాలో ప్రాధాన్యం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మిగిలిన అభ్యర్థుల పేర్లతో రెండో జాబితాను త్వరలోనే విడుదల చేసే అవకాశం ఉంది.

## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై కూటమి ప్రభుత్వ మొండి వైఖరి తగదు: షర్మిల

ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఉద్యోగులు మంగళవారం నుంచి చేపడుతున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగుల డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి సరికాదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం తన పట్టువిడుపులు ప్రదర్శించి, విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)ని తక్షణమే చర్చలకు ఆహ్వానించాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఉద్యోగుల ఉద్యమాన్ని అణిచివేయాలని చూడటం అత్యంత దారుణం. ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం" అని అన్నారు. ఇప్పటికే 58 సార్లు చర్చలు జరిపినా సమస్యను పరిష్కరించకుండా తాత్సారం చేస్తూ, 63 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వమే పరోక్షంగా సమ్మె వైపు నెట్టివేసిందని ఆమె ఆరోపించారు. ఉద్యోగులు చెబుతున్న 29 డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వాటిని తక్షణమే అమలు చేయాలని షర్మిల ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా, 25 ఏళ్లుగా పనిచేస్తున్న 27 వేల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సంస్థలో విలీనం చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులతో సహా అపరిమిత వైద్య విధానాన్ని అమలు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, 7500 మంది జూనియర్ లైన్‌మెన్‌లకు పాత సర్వీసు నిబంధనలు వర్తింపజేయాలని, కారుణ్య నియామకాలను పాత పద్ధతి లోనే కొనసాగించాలని సూచించారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 4 డీఏ/డీఆర్‌లను వెంటనే విడుదల చేయడంతో పాటు, విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. విద్యుత్ జేఏసీ చేస్తున్న ఈ ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు.

## సీఎం పదవిపై సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు.. కర్ణాటక కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారానికి మరింత బలం చేకూరుస్తూ, సీఎం సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం అధిష్ఠానం అభిప్రాయం ఉంటే సరిపోదని, మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేరని ఆయన సోమవారం స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇటీవల చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో సిద్ధరామయ్య స్పందన ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల ఓ ప్రాంతీయ చానల్‌తో మాట్లాడిన డీకే శివకుమార్, సీఎం ఎంపికకు అధిష్ఠానం అభిప్రాయం ఒక్కటే సరిపోతుందని, ఎమ్మెల్యేల మద్దతు అవసరం లేదన్నట్లుగా వ్యాఖ్యానించారు. దీనిపై విలేకరులు ప్రశ్నించగా సిద్ధరామయ్య బదులిస్తూ "ఎమ్మెల్యేల అభిప్రాయం లేకుండా ఎవరూ ముఖ్యమంత్రి కాలేరు. మెజారిటీ మద్దతు తప్పనిసరి. అయితే, అధిష్ఠానం ఆశీస్సులు కూడా కచ్చితంగా ఉండాలి. రెండూ ముఖ్యమే" అని తేల్చిచెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం నవంబర్ నాటికి రెండున్నరేళ్ల పదవీకాలం పూర్తి చేసుకోనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పు జరగవచ్చని, దీనిని కొందరు 'నవంబర్ విప్లవం'గా అభివర్ణిస్తూ ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం అత్యధిక కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు సిద్ధరామయ్యకే ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని కాదని అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకోదని ఆయన వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తన కేబినెట్ సహచరులతో కలిసి ఏర్పాటు చేసిన విందు భేటీ రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే దీనిని సిద్ధరామయ్య కొట్టిపారేశారు. "ఆ విందు భోజనానికి, కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు ఎలాంటి సంబంధం లేదు. నేను తరచూ ఇలాంటి విందులు ఏర్పాటు చేస్తుంటాను. అదొక సాధారణ సమావేశం మాత్రమే" అని ఆయన వివరించారు.

## ట్రంప్‌పై బైడెన్, క్లింటన్ ప్రశంసలు.. గాజా శాంతి ఒప్పందంతో మారిన సీన్!

అమెరికా రాజకీయాల్లో అరుదుగా కనిపించే దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆయన రాజకీయ ప్రత్యర్థులు, మాజీ అధ్యక్షులు జో బైడెన్, బిల్ క్లింటన్ ప్రశంసల వర్షం కురిపించారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరదించుతూ, ట్రంప్ చొరవతో కుదిరిన శాంతి ఒప్పందమే ఈ అనూహ్య పరిణామానికి కారణమైంది. ఈ ఒప్పందంలో భాగంగా, రెండేళ్లుగా హమాస్ చెరలో ఉన్న 20 మంది ఇజ్రాయెలీ బందీలు సురక్షితంగా తమ స్వదేశానికి చేరుకున్నారు.ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల శాంతి ప్రణాళికలో భాగంగా ఈ కీలక ముందడుగు పడింది. ఈ ఒప్పందంపై మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హర్షం వ్యక్తం చేశారు. గాజా ఒప్పందాన్ని ఆయన స్వాగతించారు. "ఇలాంటి ఒప్పందం కుదిరేలా చూడటం సులభమైన విషయం కాదు. బందీల విడుదల చాలా సంతోషాన్నిచ్చింది" అని ఆయన అన్నారు. అమెరికా, ప్రపంచ దేశాల మద్దతుతో మధ్యప్రాచ్యం శాంతి బాట పడుతోందని బైడెన్ వ్యాఖ్యానించారు.మరో మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ కూడా ట్రంప్ చొరవను ప్రశంసించారు. "హమాస్ చెరలో మిగిలిన ఇజ్రాయెల్ బందీలు సజీవంగా తిరిగి రావడం... ఇప్పుడు కాల్పుల విరమణ జరగడం, 20 మంది బందీలు విడుదల కావడం, గాజాకు మానవతా సాయం అందడం గొప్ప విషయం. ఈ ఘనత అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం, ఖతార్ వంటి దేశాలకు దక్కుతుంది" అని క్లింటన్ ప్రశంసించారు. రాజకీయ ప్రత్యర్థుల నుంచి వచ్చిన ఈ పొగడ్తలపై అధ్యక్షుడు ట్రంప్ స్పందిస్తూ, "ఇదంతా చాలా బాగుంది. వారు వాస్తవాలు మాట్లాడుతున్నారు" అని అన్నారు. కాగా, ఈజిప్టులోని షర్మ్ ఎల్-షేక్‌లో ఈ చారిత్రక శాంతి ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలి సంతకం చేయగా, ఆ తర్వాత ఈజిప్ట్, ఖతార్, తుర్కియే అధినేతలు సంతకాలు చేశారు.

# భారతదేశంలో రహదారులు మరింత సురక్షితం చేయాలి

(సి.హెచ్.ప్రతాప్)



**అక్షర విజేత :** భారతదేశ రహదారులపై ప్రతిరోజూ వేల సంఖ్యలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వీటిలో గణనీయమైన వాటి బారిన పాదచారులే పడుతున్నారు. జాతీయ రహదారి భద్రతా గణాంకాల ప్రకారం, దేశంలో రోడ్డు ప్రమాద మరణాల్లో సుమారు మూడో వంతు పాదచారులవే. నగరాలు విస్తరిస్తున్నాయి, వాహనాల సంఖ్య పెరుగుతోంది, కానీ మనుషులు సురక్షితంగా నడవగల రోడ్డు స్థలం మాత్రం తగ్గిపోతోంది. పాదచారుల రక్షణ ఇప్పుడు ఒక సామాజిక అవసరంగా మారింది. పాదచారి భద్రత అంటే కేవలం జెబ్రా క్రాసింగ్‌లు వేయడం లేదా హెచ్చరిక బోర్డులు పెట్టడమే కాదు. అది సమగ్ర దృష్టికోణంతో చూడాల్సిన అంశం. రహదారి రూపకల్పన, నగర ప్రణాళిక, చట్ట అమలు, ప్రజల అవగాహన ‒ ఈ నాలుగు స్తంభాలపై పాదచారి భద్రత నిలబడి ఉంటుంది. మొదటగా మౌలిక వసతులు. పాదచారుల కోసం విస్తారమైన, నిరోధాలు లేని పాదదారులు ఉండటం ప్రాథమిక అవసరం. అనేక పట్టణాల్లో పాదదారులు లేకపోవడం వల్ల ప్రజలు రోడ్డుమధ్య నడవక తప్పడం ప్రమాదాలకు దారి తీస్తోంది. పాదదారులు వాహనాల పార్కింగ్‌కి లేదా దుకాణాల విస్తరణకు ఉపయోగించబడకూడదు. వీధిదీపాలు సరిగా వెలిగేలా, రోడ్లపై నీరు నిల్వ కాకుండా, ట్రాఫిక్ సిగ్నల్ సమయాలు పాదచారులకు అనుకూలంగా ఉండేలా చూడాలి. బస్‌స్టాప్‌లు మరియు మెట్రో స్టేషన్లు పాదచారులు సులభంగా చేరగలిగేలా రూపకల్పన కావాలి. రెండవది చట్టపరమైన కఠినత. వేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి కారణాలతో పాదచారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ విషయంలో పోలీసు పర్యవేక్షణను కఠినతరం చేయాలి. కెమెరా ఆధారిత నియంత్రణ వ్యవస్థలు విస్తృతంగా అమలు చేయాలి. పాదచారుల క్రాసింగ్ వద్ద ఆగకపోయే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే పాదచారుల హక్కులను రహదారి రవాణా చట్టంలో స్పష్టంగా చేర్చడం అవసరం. మూడవది ప్రజల అవగాహన. రహదారి సంస్కారం చిన్ననాటి నుంచే నేర్పించాలి. పాదచారి కూడా రహదారిపై సమాన బాధ్యత కలిగిన వ్యక్తే. అనుమతించని చోట రోడ్డును దాటకూడదు, ఫోన్ చూస్తూ నడవకూడదు, రాత్రివేళ ప్రతిబింబించే దుస్తులు ధరించడం అలవాటు కావాలి. డ్రైవర్లు కూడా పాదచారుల పట్ల సానుభూతి చూపడం, వేగాన్ని నియంత్రించడం నేర్చుకోవాలి. ఇది కేవలం చట్టపరమైన బాధ్యత కాదు ‒ మానవ విలువల ప్రతిఫలనం. భారత ప్రభుత్వం 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలను 50 శాతం వరకు తగ్గించాలనే లక్ష్యాన్ని నిర్దేశించింది. ఇందుకోసం 'రోడ్ సేఫ్టీ ఆడిట్', 'సేఫ్ స్కూల్ జోన్', 'నిర్మల్ రోడ్స్' వంటి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. అయితే ఇవి సమర్థవంతంగా అమలవ్వాలంటే కేంద్రం, రాష్ట్రాలు, మున్సిపల్ సంస్థలు, ప్రజల మధ్య సమన్వయం కీలకం. నగరాభివృద్ధి అంటే కేవలం ఎత్తైన భవనాలు, విస్తారమైన వంతెనలు కాదు ‒ నడిచే మనిషికి భద్రత కల్పించడం కూడా అంతే ముఖ్యం. పాదచారి సురక్షితంగా నడవలేని నగరాన్ని అభివృద్ధి చెందినదని ఎలా చెప్పగలం? రహదారులు వాహనాలకే కాకుండా మనుషులకూ అనుకూలంగా మారినప్పుడు మాత్రమే భారతదేశం నిజమైన అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది. ముగింపులో, పాదచారి భద్రతను జాతీయ రహదారి విధానంలో ప్రాధాన్యతగా గుర్తించి, పాదదారులు, ఫుట్‌ఓవర్లు, స్మార్ట్ సిగ్నల్స్, చట్టపరమైన క్రమశిక్షణ, ప్రజా అవగాహన వంటి అంశాలను సమన్వయం చేయాలి. "రహదారులు వాహనాలకే కాదు, మనుషుల ప్రాణాలకు కూడా" అన్న భావన మన పాలకులనుంచి ప్రతి పౌరుని మనసులో పాతుకుపోయినప్పుడు మాత్రమే భారతదేశం పాదచారులకు నిజమైన భద్రత కలిగిన దేశంగా నిలుస్తుంది.

# ఈనెల 21 నుండి పోలీస్ సంస్మరణ వారోత్సవాలు ప్రారంభం

కమిషనరేట్ పరిధిలో సామాజిక కార్యక్రమాలు, ర్యాలీలు

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వెల్లడి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిర్వహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని, వారి త్యాగం వలనే నేడు శాంతియుత వాతవరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతి యుతంగా ఉంటున్నారని, వారి త్యాగాలను గుర్తు చేసుకోవడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మెరకు ఈనెల 21 నుండి 31వ తేదీ వరకు నిజామాబాద్ కమిషనరేటులోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, డివిజన్ ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో పోలీసు సంస్మరణ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సిపి పి.సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 20న జనరద్దీ గల ప్రదేశాలలో, ఆర్.టి.సి బస్టాండ్లలో, రైల్వే స్టేషన్స్ ప్రాంతాల్లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల బ్యానర్స్, హోర్డింగ్స్, పోస్టర్ లు ఏర్పాటు చేయడం, 21న అమరవీరుల దినోత్సవ కార్యక్రమం పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు ఉదయం 8 గంటలకు నిర్వహణ, అలాగే 22న నిజామాబాద్ డివిజన్ లో మాత్రమే అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 23న ఆయా పాఠశాలల విద్యార్థులకు సామాజిక అంశాలపై వ్యాసరచన పోటీలు ( తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలో), నిర్వహించనున్నట్లు తెలిపారు. డ్రగ్స్ నిర్వహణ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఆన్లైన్ లో నిర్వహిస్తారని తెలిపారు. అలంతేగాకుండా షార్ట్ ఫిలిమ్స్ కాంపిటేషన్ (3 నిమిషాల విడిదిగలవి ), ఫోటో గ్రఫి కాంపిటేషన్ ఉంటుందని తెలిపారు. ఈనెల 24న పోలీసు అమరవీరుల కుటుంబాలను పరమర్శించడం ఆర్మూర్, బోధన్ డివిజన్లో మాత్రం నిర్వహిస్తామని తెలిపారు. 25 నాడు సైకిల్ ర్యాలీ, ద్విచక్ర వాహనాలతో ర్యాలీ (డిచ్ పల్లి నుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్ వరకు), 26 నాడు వ్యాస రచన పోటీలు(తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలో) ఉంటాయని సిపి తెలిపారు. అలాగే క్యాటగిరి-1 లో కానిస్టేబుల్ నుండి ఎ.ఎస్.ఐ వరకు అంశం : పని ప్రదేశంలో లింగ వివక్షతపై (ఆన్ లైన్ లో) నమోదు చేసుకోవాలని సిపి సూచించారు. క్యాటగిరి 2 లో ఎస్.ఐ నుండి ఆ పై స్థాయి వరకు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని వీరికి అంశము: నేల స్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం) ఉంటుందని తెలిపారు. ఈనెల 27న నిజామాబాద్ డివిజన్ లో కొన్ని కాలనీలలో, కొన్ని గ్రామాలలో ప్రజలకు ఏమి అవసరమో వాటిని గుర్తించడం, 28 నాడు ఆర్మూర్, బోధన్ డివిజన్ లో కొన్ని కాలనీలలో, కొన్ని గ్రామాలలో ప్రజలకు ఏమి అవసరమో వాటిని గుర్తించడం అలాగే 29 నాడు పోలీస్ హెడ్ క్వార్టర్స్ యందు రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిపి తెలిపారు. ఈనెల 30న ఆన్లైన్ ద్వారా ఓపెన్ హౌజ్ కార్యక్రమాలు నిర్వహణ, 31న క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం గాంధీ చౌక్ నుండి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు నిర్వహిస్తారని సిపి తెలిపారు. ఈ పోలీసు సంస్మరణ వారోత్సవాల కార్యక్రమాల్లో విజయవంతం చేసేలా ప్రజలు, విద్యార్థులు అందరూ ఆసక్తిగా పాల్గొని విజయవంతం చేయాలని సిపి కోరారు.

## తెలకపల్లి మండల పరిధిలోని గౌరారం గ్రామానికి సందర్శించిన ఎంపీ మల్లు రవి



**అక్షర విజేత తెలకపల్లి :** గౌరారం గ్రామానికి చెందిన ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న డాక్టరేట్ వచ్చిన సందర్భంగా 26వ తేదీన భారీ ఎత్తున కవులచే గోరటి వెంకన్నకు ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి గ్రామాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి డిసిసి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, ఎస్సీ చైర్మన్ శ్రీనివాస్ బహదూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెట్టి మాధవ్ మనోహర్ రెడ్డి మండల ఇన్చార్జి బండ పర్వతాలు పిసిసి వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య గ్రామ కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పిల్ల కాదు. పులి పిల్ల

భవ్యతేజిని బాక్సింగ్ అదుర్స్. బంగారు పథకాం సాధించిన బంగారు తల్లి.

హనుమకొండ లో జరిగిన పోటీల్లో అదరగొట్టిన బాలిక





**అక్షర విజేత షాద్ నగర్ :** చూడ్డానికి పల్లెనించే వచ్చింది. కానీ యుద్ధానికి దిగేసరికి చూసే వాళ్లకు పులి పిల్లలా కనిపించింది.కొదమసింహంలా గర్జించింది. అన్యుంత ఆధిపత్యాన్ని ప్రదర్శించి బంగారు పథకాలను సాధించింది. కొందరుకు మండల కేంద్రం లోని గురుకుల పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని భవ్య తేజిని ఘనత ఇది. మండల కేంద్రానికి చెందిన జిల్లెల్ల జంగయ్య కూతురు భవ్య తేజిని చిన్నతనం నుంచి యుద్ధ విద్యల పట్ల ఆసక్తిని పెంచుకొని అటు దిశగా అడుగులు వేసింది. గతంలో కరాటే పోటీల్లో ఎల్లో బెల్టు సాధించిన ఈ బాలిక హనుమకొండ లో జరిగిన బాక్సింగ్ పోటీలలో రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకాన్ని సాధించి ఔరా అనిపించింది. ఈనెల 10 నుంచి 12 మధ్యన జరిగిన అండర్ 17 బాక్సింగ్ పోటీలలో ఈ ఘనతను సాధించింది. ఈ సందర్భంగా వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో సన్మానాన్ని అందుకుంది. అతి చిన్న వయసులో ఈ ఘనతను సాధించిన చిన్నారిని గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. బాలికకు ఈ రంగంలో మంచి భవిష్యత్తు అందాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## గుస్సాడి, దండారి వేడుకలు





**అక్షర విజేత అదిలాబాద్ జిల్లా బ్యూరో :** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలము లోని మడగూడ గ్రామములో దీపావళి పండుగ వారము రోజుల ముందు నుంచి ఆదివాసి,గోండు, కొలాం,గిరిజనులు సంస్కృతి, సంప్రదాయాలకు భోగి పండుగ తో దండారి ఉత్సవాలను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో పటేల్ లక్ష్మణ్, నాగోరావు, హనుమంతు, సీతారాం, గంగారామ్,తెలంగ్రావ్, దయానంద్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యకల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన బ్యాగారి బాలకృష్ణ వయస్సు 58స, నిన్న రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మర్కూక్ మండల బి ఆర్ఎస్ పార్టీ బిసిసెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్ మంగళవారం రోజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు సోమా వెంకటేష్ దేవరాయ శేఖర్,ముమ్మడి దొడ్డాచారీ,కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.

## మహబూబాబాదు నియోజకవర్గంలో కార్యకర్తల అభిప్రాయ సేకరణ కార్యక్రమం



**అక్షరవిజేత,షాద్నగర్ :** డిసిసి అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్... తెలంగాణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...పార్టీని సంస్థగత పునర్నిర్మాణంలో భాగంగా నూతన డీసీసీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను పార్టీ ప్రారంభించిందని పేర్కొన్నారు. కావున పార్టీనీ మరింత బలోపేతం చేయగల సామర్థ్యం ఉన్న అభ్యర్థిని ప్రతిపాదించాలని అన్నారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మీడియా సమక్షంలో డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు ఫారమ్‌ను విడుదల చేశారు. ఆతర్వాత అబ్జర్వర్లు స్థానిక నాయకులతో ముఖాముఖిగా చర్చించి, డీసీసీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల అభ్యర్థుల అభిప్రాయాలు, సూచనలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ ప్రధాన అబ్జర్వర్ మరియు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు డా.మురళి నాయక్ , జిల్లా భరత్ చంద్రా రెడ్డి, టీపీసీసీ ప్రతినిధులు ఎం.డి. అవేజ్, ఇందిరా రావు, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, జిల్లా స్థాయి నాయకులు, షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కృష్ణా, సీతారాం,శివ (చేగూర్) పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న యువకులు

మరణించిన కుటుంబానికి 15,000 ఆర్థిక సహాయం




**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** గోపాల్పేట్ మండల కేంద్రం రాంనగర్ కాలనీకి చెందిన ద్యారాపోగు రామచంద్రి (41) గత పది హేను రోజుల క్రితం మరణించగా మంగళవారం తన తోటి కాలనీ మిత్రులు చలించిపోయి రాంనగర్ కాలనీ సేవా సమితి వాట్సాప్ వేదికగా ఒకరి కొకరు చర్చించుకుని తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని జమచేసి. జమచేసిన 15,000 రూపాయలను ద్యారాపోగు రామాచెంద్రి భార్య విజయ కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని రాంనగర్ కాలనీ సేవా సమితి కమిటీ మెంబర్స్ మనోధైర్యాన్ని ఇచ్చారు.

## రేవల్లి మండలం ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడిగా గణేష్ కుమార్

ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా ఫోటోగ్రాఫర్స్



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో నూతన ఫోటోగ్రాఫర్స్ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా ఫోటోగ్రాఫర్స్ హాజరయ్యారు. ఆయన ఆధ్వర్యంలో రేవల్లి కమిటీ ఎన్నుకోబడింది. కమిటీ సభ్యుల ఏకగ్రీవంగా ఎన్నిక అధ్యక్షుడిగా టీ గణేష్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి డి జానీ, ఉపాధ్యక్షుడు మధు,క్యాషియర్ గా సుధాకర్, చేశారు.గౌరవ అధ్యక్షుడు రామారావు, ప్రచార కార్యదర్శిగా రంజిత్ కుమార్ కుటుంబ భరోసా ఏజెంట్గా ఎండి కయూమ్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజు, శ్రీకాంత్, నాగరాజు, రాము, రవి, తదితరులు పాల్గొన్నారు

## మినీ గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో



**అక్షర విజేత మరిపెడ :** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర కళాశాల మరియు మినీ గురుకుల పాఠశాలను ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి సందర్శించారు. అనంతరం మినీ గురుకుల విద్యార్థినుల తో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపల్ ఉమారాణి, వైస్ ప్రిన్సిపల్ విజయశాంతి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మైథిలి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మహా మిన్న...







**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని రిటైర్డ్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సుంకోజు శ్రీరాములు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డులో గల భాగ్యలక్ష్మి ఆటో ఫిల్లింగ్ స్టేషన్ లో అనాధలకు, నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు గత శుక్రవారం నుండి ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమాజంలో ఎంతోమంది తినడానికి ఆహారం లేక విలవిలలాడుతుంటారని, అలాంటి వారి కోసమే ఈ ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించ తలపెట్టినట్టు ఆయన వివరించారు. గతంలో బాసరలో కూడా నిరుపేదలకోసం ఇలాంటి ఉచిత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం తన భాగ్యలక్ష్మి ఆటో ఫీలింగ్ స్టేషన్ లోనే మధ్యాహ్నం ఒంటిగంట నుంచి మూడు గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతూ ఉంటుందని ప్రతి రోజు వంద మందికి తన ట్రస్టు ద్వారా ఆహార అందిస్తామని ఎవరైనా నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమానికి కుల మతాలకతీతంగా ఎవరైనా పాల్గొనచ్చని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి గెలవాలి

షేక్ పేట్ లో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రచారం







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో షేక్ పేట్ డివిజన్ పరిధిలోని నాయకులతో బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచార శైలీ బిఆర్ఎస్ పార్టీ విజయంకోసం అనుసరించాల్సిన విషయాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. అనంతరం గడిచిన రెండు సంవత్సరాల కాలంలో వివిధ పథకాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ప్రజలకు బాకీపడ్డ డబ్బుల వివరాలు తెలియజేస్తూ కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణి చేయాలని నాయకులకు అందజేయడం జరిగింది. ఈ సమావేశంలో యువ నాయకులు జైసింహా స్థానిక నాయకులు, ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# నేర రహిత కమిషనరేటుగా మార్చడానికి తమ వంతు కృషి

**కమ్యూనిటి కాంటాక్ట్స్, 8713 సి.సి టివిలు ఏర్పాటు**

**సి.సి కెమెరాల ఏర్పాటుకు ప్రజలలో చైతన్యం రావాలి**

**పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య**




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాను నేర రహిత కమిషనరేట్ గా మార్చడానికి తమవంతు కృషి చేస్తున్నామని పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. అభివృద్ధి అనేది నేరరహిత సమాజంగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని కాని అలా కాకుండా ప్రతి రోజు ఎక్కడో ఒక చోట నేరం జరడం, ఆ నేరం జరిగిన సంఘటన నుండి బయట పడేలోపు మరో నేరం జరగడం లాంటి విముక్తి అసాంఘిక ఘటనలనుండి విముక్తి పోందాలటే ప్రజల సహకారం ఎంతో అవసరమని సిపి పేర్కొన్నారు. సమాజంలో అనేక రకాల నేరాలు చోటు చేసుకోవడం జరుగుతుందని , అలాంటి సంఘటనలో నేరాలకు పాల్పడే వారిని సకాలంలో సి.సి కెమోరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ముఖ్యంగా బ్యాంకులు, వ్యాపార సముదాయాలు, ఫ్యాక్టరీలు, రోడ్డు భద్రత ట్రాపిక్ నియంత్రణకు సిసి కెమెరాలు ఎంతగానో అవసరమవుతాయన సిపి తెలిపారు. సమాజంలో " సైబర్ క్రైమ్ రేటు" రోజు రోజుకు పెరుగుతోందని అనారు. ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఉండాలంటే సి.సి కెమోరాలు ఎంత గానో ఉపయోగపడుతాయని. వాటి వలన నేరాలు అదుపులోకి రావడం జరుగుతుందని సిపి పేర్కొన్నారు. వ్యాపార వాణిజ్య సంస్థలు (బంగారు షాపులు, వస్త్ర దుఖాణాలు, ఎలక్ట్రికల్ షాపులు మొదలగునవి) షాపుల్లో సి.సి కెమోరాలు ఏర్పాటుతో పాటు షాపు బయట కూడా సి.సి కెమెరాలు ఏర్పాటుతో నేరస్తులను తొందరగా పట్టుకోవచ్చుని, దొంగిలించబడిన వస్తువులు తొందరగా రికవరి అవుతాయని, అంతేగాక సమయం చాలా ఆదా అవుతుందని తెలిపారు. అలాగే ర్యాలీలు జరిగే ప్రాంతాలలో ప్రధాన కూడలీలలో ఎదైనా ప్రాపర్టీలకు నష్టం జరిగిన అలాంటి దృష్యా లను తొందరగా పట్టుకోవచ్చునని తెలిపారు. ఈ సి.సి కెమెరాల వలన, ఇలాంటి సంఘటనలు చేసేవారు బయంతో చేయకుండా కట్టడి చేయడం జరుగుతుందన్నారు. స్కూల్స్, కాలేజీలలో జరిగే ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ చేసేవారు చేయకుండా ఉండడానికి ఎంతగానో ఉపయోగ పడుతాయని, కాలేజీ బయట వాహానలను ఇతరులు దొంగిలించిన లేదా డ్యామోజీ చేసిన, లేదా దాడులు జరిగిన ఈ సి.సి కెమెరాల సహాయంతో ఎంతో పసి కట్టవచ్చును. నేరాలు నియంత్రించ వచ్చును. మహిళలపై జరిగే దాడులను అరికట్టవచ్చును. బ్యాంక్ లో, ఎటిఎంలలో లోపల, బయట ప్రాంతాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలకు ఎంతో మెలు చేసిన వారవుతారనా. కొన్ని ప్రాంతాలలో ఖాతాదారులను తమ దృష్టి మల్లించి వారి దగ్గర గల డబ్బుల దొంగతనాలు, మరి కొందరు నకిలీ డి.డి లు/చెక్కు ఇస్తున్న వారి నుండి రక్షించ వచ్చుని తెలిపారు. ఖాతాదారులు ఎటిఎం లలో కార్డులు తారుమారు కాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఉపయోగ పడుతాయి. సి.సి కెమెరాల వలన బ్యాంక్ ఉద్యోగులకు కూడా ఎంతో ఉపయోగపడుతాయి, నేరాలు అదుపు చేసిన వారు అవుతారు. అలాగే దేవాలయాలలో, మసీదులలో, చర్చి, గురుద్వారాలో తప్పకుండా సిసి కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి అన్నారు. ఎప్పుడు ఎలాంటి సంఘటన ఎదురు అవుతుందో తెలియదని, ఎద్దైన సంఘటన అయినప్పుడు ప్రధానంగా సి.సి కెమెరాల పుటేజీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సినిమా ధియోటర్లలో ప్రధానంగా లోపలి భాగంలో బాల్కనీ లో గేటు ఎంట్రన్స్ లలో, పార్కింగ్ స్థలంలో తప్పక సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మహిళాల పై బంగారు ఆభరణాలు, దారి దోపిడీలు, వారి ఆచూకీ లభ్యమౌతాయని తెలిపారు. వాహానాలు నిలుపు స్థలాలలో ఎవరు ఎవరి వాహానాలను తీసుకెల్తున్నారో పసిగట్టవచ్చును. రాత్రి, ఉదయం సమయంలో జరిగే దొంగత నాలను అరికట్ట వచ్చును.అపార్టుమెంట్లు, హాస్పిటల్స్ లలో కూడా లోపల, వాహానాల పార్కింగ్ స్థలాలలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలి. ప్రధాన కూడళ్లలో రోడ్డు ప్రమా ధాలను అరికట్ట వచ్చును. ప్రమాధం జరిగిన సమయంలో ఎవరి తప్పో వారి పై చర్యలు తీసు కొనబడును. ట్రాఫిక్ జామ్ ను కూడా నియంత్రించవచ్చును. క్రీడా మైదానాలలో జరిగే చిన్న చిన్న సంఘటలను అరి కట్టవచ్చును. నేరాలు చేసిన వారిని అతి తక్కువ సమయంలో పట్టుకొవచ్చుని సిపి తెలిపారు.

# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్









**పాఠశాలలు, ఏటీసీ కేంద్రాలలో సదుపాయాల పరిశీలన**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా సిరికొండ, భీంగల్, కమ్మర్పల్లి మండలాల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను సందర్శించి, వసతి సదుపాయాలను పరిశీలించారు. సిరికొండ మండలం చిమన్ పల్లి గ్రామంలో కొనసాతున్న జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, తరగతి గదులు, డార్మెటరీ, కిచెన్, టాయిలెట్స్ లను పరిశీలించారు. సరైన వసతులు లేకుండా కిచెన్, టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వహణ తీరును చక్కదిద్దాలని, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే ప్రాంగణంలో కొనసాగుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అవసరమైన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. అనంతరం కమ్మర్పల్లి మండలం బషీరాబాద్, భీంగల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలకు అనుసంధానంగా నూతనంగా నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)లను కలెక్టర్ సందర్శించారు. ఈ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఇంకనూ అవసరం ఉన్న మౌలిక వసతుల గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భీంగల్ ఏ.టీ.సీ కేంద్రం తుది దశ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించాలని, ఆయా కోర్సులలో పూర్తి స్థాయిలో అభ్యర్థులు ప్రవేశాలు పొందేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ఈరోజు ZPPHS గోపాలపేట్ నందు సి పి ఆర్ అవగాహన కార్యక్రమం







**డాక్టర్స్ కృష్ణకుమారి, చాంద్ పాషా**

**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో డాక్టర్స్ మాట్లాడుతూ. తెలుసుకోవాల్సిన విషయాలు గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు వారి ప్రాణాలను కాపాడేందుకు చేసే అత్యవసర ప్రక్రియే సీపీఆర్.గుండెపోటు.. ప్రస్తుత పరిస్థితుల్లో జనాలు ఎక్కువగా ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్య. ఈ మధ్య కాలంలో గుండెపోటు కేసులు విపరీతంగా పెరిగిపోయాయి. చిన్న, పెద్ద అనే తేడా లేదు.. ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉన్న వారు సైతం గుండెపోటు బారిన పడుతున్నారు. సడెన్ గా హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిపోతున్నారు. చికిత్స అందించడం ఏ మాత్రం ఆలస్యం అయినా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి.

**చెస్ట్ కంప్రెషన్స్**

బాధితుడి పక్కన మోకాళ్ల మీద కూర్చోవాలి. ఆ వ్యక్తి రొమ్ము మధ్య ఎముక కింద భాగంలో ఒక చేతి మీద ఒక చెయ్యి పెట్టి, వేళ్ళ మధ్య వేళ్ళను పెట్టి.. మన శరీరం బరువు మొత్తం పడేలా, పైకి లెక్కపెడుతూ నిమిషానికి 100-120 సార్లు ఛాతి మీద ఒత్తాలి. ప్రతిసారి 2-2.5 అంగుళాలు లోపలికి, లేక ఛాతిలో మూడవ వంతు లోపలికి వెళ్ళి వచ్చేలాగా నొక్కాలి. పక్కటి ఎముకల మీద ఆ బలం పెడితే విరిగిపోతాయని గుర్తు పెట్టుకోవాలి. కొన్నిసార్లు సరిగ్గా సీపీఆర్ చేసినప్పటికీ ఆ ఎముకలు విరిగే అవకాశం ఉంటుంది. అయినా కంగారు పడకూడదు. ప్రాణాలు నిలిస్తే అవి సులువుగానే అతుక్కుంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**ఎయిర్‌వే పేటెన్సీ..**

సాధారణంగా పడుకొని ఉన్నప్పుడు, ఆ వ్యక్తి నాలుక వెనుకకు పడిపోవడం వల్ల, గాలి ద్వారం మూసుకు పోయే ప్రమాదం ఉంటుంది. గాలి వెళ్ళే ద్వారం పూర్తిగా తెరిచి ఉండడానికి, ఆ వ్యక్తి తలను వెనక్కి అని, దవడ పైకి లేపి ఉంచాలి. దానితో గాలి ద్వారం తెరిచి ఉండడం వల్ల, కొంత వరకు గాలి ఊపిరితిత్తులలోకి వెళ్తుంది.

**శ్వాస ఆడేలా చూడటం..**

బాధితుడికి ఊపిరి అందించడానికి ఆక్సిజన్ మాస్క్ వెంటనే అందుబాటులో ఉండకపోవచ్చు. అప్పుడు సన్నటి రుమాలు లేక ఏదైనా క్లాత్ అడ్డుగా పెట్టుకొని గాలి అందించవచ్చు. నోరు పూర్తిగా నోటితో మూస్తూ, ముక్కును వేళ్లతో లేదా చెంపతో మూసి, గాలి ద్వారం తెరిచి ఉండేలా తలను పట్టుకొని, ఆ వ్యక్తి ఛాతి పైకి లేచేలా పూర్తిగా ఒక సెకను గాలిని ఊదాలి.

ప్రతి 30 కంప్రెషన్స్‌కు రెండు సార్లు (30:2) గాలి అందిస్తూ సీపీఆర్‌ను కొనసాగించాలి.

ఇలా చేయడం చాలా అలసట కలిగిస్తుంది. అందుకే 2 నిమిషాలకు ఒకసారి మరొకరి సాయం తీసుకునే ప్రయత్నం చేయాలి.



కాసేపటి తర్వాత గుండె కొట్టుకోవడం మొదలైందా లేదా అని మెడ పక్కన వేళ్లు పెట్టి పల్స్ చూడాలి.

గుండె కొట్టుకోవడం మొదలై, ఊపిరి తీసుకునే వరకు ఇది కొనసాగించాలి.

అప్పటికీ బాధితుడు స్పృహలోకి రాకపోతే ఒక పక్కకు తిప్పి (రికవరీ పొజిషన్‌లో) పడుకో పెట్టి ఉంచాలి.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కృష్ణకుమారి, అలాగే డాక్టర్ చాంద్ పాషా, సూపర్వైజర్స్ ,హెడ్మాస్టర్స్, టీచర్స్, ఏఎన్ఎం, తో పాటు ఆశాలు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకే డిసిసి, సీసీసీ ల నియామక ప్రక్రియ

**బోధన్ లో ఏఐసిసి పరిశీలకులు రిజ్వాన్ అర్షద్**






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఏఐసిసి ఆదేశాల ప్రకారం కాంగ్రెస్ పార్టీనీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా డిసిసి సీసీసీ ల నియామకం చేపట్టిందని, అయితే పార్టీలో నాయకులుగాని కార్యకర్తలు గాని ప్రజల మధ్య ఉంటూ పార్టీ కోసం పనిచేసే వారికే పార్టీలో పదవులు దక్కుతాయని బోధన్ లో ఏఐసిసి పరిశీలకులు రిజ్వాన్ అర్షద్ స్పష్టం చేశారు. మంగళవారం బోధన్ నియోజకవర్గంలో బ్లాక్ ఏ, బ్లాక్ బి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘటన స్రుజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్ణాటక ఎమ్మెల్యే, ఏఐసిసి పరిశీలకులు రిజ్వాన్ అర్షద్ పాల్గొన్నారు. అనంతరం డిసిసి అధ్యక్ష పదవి నియామకం కొరకు అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీనీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ నీ ప్రధాన మంత్రి చేయడానికి కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా డిసిసి సీసీసీ ల నియామకం చేపట్టిందని, ప్రజల మధ్య ఉంటూ పార్టీ కోసం పనిచేసే పలికే పదవి దక్కుతుందని అన్నారు. దేశంలో బీజేపీ ఎలక్షన్ కమిషన్ ను, సిబిఐ ను తమవద్ద ఉంచుకొని ఎవరూ తమను ఓడించలేము అని అహంకారంతో ఉన్నారని మరోవైపు దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ఉన్నారని ఆయన అన్నారు. భారతదేశ ప్రజలు ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న వ్యక్తులని వారికి నచ్చిన వారికి అధికారం ఇస్తూ నచ్చని వారి ఇంటికి పంపిస్తారని త్వరలోనే బిజెపి ఇంటికి పోయి రోజులు వస్తున్నాయని ఆయన అన్నారు రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ ఎవరు తమను ఊహించలేము అనే అహంకారంలో ఉన్న సమయంలో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపి కాంగ్రెస్ కు అధికారం ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి ఎంతో ముందంజలో ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్, అరెపల్లి మోహన్, రవి బాబు, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, అంత రెడ్డి రాజారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# నాగపూర్ కు ప్రయాణం అంటేనే భయం.!

**ప్రాణాలు అరిచేతులలో పెట్టుకొని ప్రయాణించాల్సిందే..!!**

**వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు.. నాగపూర్ కు బస్సులు బంద్**





**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి ప్రయాణం చేయాలి అంటే తమ ప్రాణాలని అరిచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిందే అని అంటున్నారు. ప్రయాణికులు స్థానికుల సమాచారం మేరకు వర్షాల కారణంగా రేవల్లి నుండి నాగపూర్ రోడ్డు దెబ్బ తినడంతో అక్కడక్కడ పెద్ద పెద్ద గుంతలు కంకర తేలి ఎక్కడ గుంత ఉందో తెలియక ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో వారం రోజులుగా బస్సులు నడవక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దెబ్బతిన్న రోడ్డు పై ఓ రోజు ఆర్టీసీ బస్సు పడిపోయే ప్రమాదం తృటిలో తప్పిందని స్థానికులు తెలుపుతున్నారు. అదేవిధంగా రేవల్లి నుండి నాగపూర్ మధ్య రెండున్నర కిలోమీటర్ల దూరం ఉండగా గుంతలతో అలాగే కంకర తేలి రోడ్డు అధ్వానంగా మారింది. పై అధికారులు చర్యలు తీసుకొని రోడ్డు బాగు చేసి బస్సులు నడిపే విధంగా చేయాలని ఇటు రేవల్లి అలాగే నాగపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

# మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టొబాకో ఫ్రీ యూత్ అవేర్‌నెస్ కార్యక్రమం...




**అక్షర విజేత దేవరకొండ :** మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎలో ఎకనామిక్స్ కామర్స్ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో టొబాకో ఫ్రీ యూత్ అనే కార్యక్రమాన్ని దేవరకొండ హెల్త్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యానికి టొబాకో వలన కలిగే నష్టాలు అలాగే గుండెపోటుకు గురైన వారికి సి పి ఆర్ ఎలా చేయాలో విద్యార్థులకు ప్రాక్టికల్ చేసి చూపించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ ఇలాంటి అవేర్నెస్ కార్యక్రమాల వలన విద్యార్థులకు ఎంతగానో అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ, సూపర్వైజర్ సఫియా, హెల్త్ అసిస్టెంట్ వినోద్ కుమార్, లింగయ్య, ఇర్ఫాత్, ఆశ వర్కర్ సుమలత వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, కొండల్ ,హనుమ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాసరలో ఈనెల 17 నుండి శ్రీ శృంగేరి శంకరమఠం వారి

**శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠాపన కుంభాభిషేక మహోత్సవం**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బాసరలోని శ్రీ శృంగేరి శంకరమఠం ఆధ్వర్యంలో ఈనెల 17నుండి 19 వరకు శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠాపన, కుంభాభిషేక మహోత్సవం జగద్గురువులు శ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారి కరకమలములచే వైభవంగా నిర్వహించబడుతుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిజామాబాద్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలోని లలిత ఆశ్రమ ఆలయ వ్యవస్థాపకులు కీర్తిశేషులు వేలేటి సుధాకర్ శర్మ కోరిక మేరకు భక్తులు, ప్రముఖులు, శృంగేరి మఠం సహకారంతో నిర్మించబడిందని, ఆయన ఆత్మసాక్షిగా ఈ ఆలయం రూపుదిద్దుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ప్రతిష్ఠాపన, కుంభాభిషేక మహోత్సవ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టిమిల్ల హరిప్రసాద్ , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భవిష్యత్తులో ఈ ఆలయంలో వేదపాఠశాల, మహానంది, భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ, వసతి సదుపాయాలు ఏర్పాటు చేయబడనున్నాయని తెలిపారు. ఈ ఆలయం భవిష్యత్తులో మహా పుణ్యక్షేత్రంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య నిర్వాహకులు వేలేటి రాజేందర్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు కొమ్మ సుధాకర్, మోటూరు వెంకటేశం, బచ్చు గోపాల్, ముత్యపు సంతోష్, శనిశెట్టి అభిషేక్, పి. సతీష్ రావు (బాసర మాజీ సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు.

# గో సంతతి పెరుగుతేనె భూసారం పెరుగుతుంది

**తెలంగాణ ప్రాంత గో సేవ ప్రముఖ్ వెంకటశ్రీనివాస్ జీ.**

**పాఠశాల విద్యార్థులకు గో విజ్ఞాన పరీక్షలు.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ ప్రాంత గో సేవ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నం త్రిశక్తి దేవాలయంలో విద్యార్థులకు గో విజ్ఞాన పరీక్షలలో మండల స్థాయి ఉత్తీర్ణులైన వివిధ పాఠశాలలలోని విద్యార్థిని, విద్యార్థులకు జిల్లాస్థాయి పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఈ పరీక్షలలో గోవిజ్ఞానం, ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రాంత గో సేవ ప్రముఖ్ వెంకటశ్రీనివాస్ జీ మాట్లాడుతూ గోవు యొక్క విశిష్టత, గో సంతతి వల్ల లాభాలను గూర్చి వివరిస్తూ... గోసంతానం పెరుగుతేనే భూసారం పెరుగుతుందని గోవుల ద్వారా పాల ఉత్పత్తి, గో ఆధారిత వ్యవసాయంతో మనము ఆరోగ్యంగా ఉంటామన్నారు. మనకు స్వాతంత్రం వచ్చినప్పుడు ప్రతి ఇంటికి 4 గోవులు ఉండేదని, ప్రస్తుతం మొత్తం గోవుల సంఖ్య 20 కోట్లకు తగ్గాయి. ఈ కార్యక్రమంలో విభాగ్ గో సేవ ప్రముఖ్ బేరు వేణుగోపాల్, మహేశ్వరం భాగ్ గో సేవ కన్వీనర్ ఎంపల్ల సుధాకర్ రెడ్డి, బాగ్ గో సేవ ప్రముఖ్ రాచమల్ల అబ్బయ్య, భాగ్ కార్యవాహ భోగవరపు రమేష్, 9 పాఠశాలల నుండి 300 మంది విద్యార్థులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# మహిళ వ్యవసాయ కూలీలకు ఉపకరణాల పంపిణీ



**అక్షర విజేత, గణపురం :** గణపురంమండలంలోని పరశురాంపల్లి గ్రామంలో150 మంది మహిళా వ్యవసాయ కూలీలకురోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సహకారం తోసేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీల కొరత ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో ఉన్నకొద్ది మంది కూలీలకు తక్కువ శ్రమ తో పనులు చేసే విధంగా పనిముట్లు అందించాలనే ఉద్దేశ్యం తో రోటరీ క్లబ్ వరంగల్ సహకారం పనిముట్లు అందించటం జరిగిందని,ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కొండూరు శివ ప్రసాద్ క్లబ్ మెంబెర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆదర్శ రైతు కట్కూరి తిరుపతి రెడ్డి లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# ఓట్ చోర్ సంతకాల సేకరణ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన రంగారెడ్డి జిల్లా

ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ విజయవంతం

రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 20వేల పైచిలుకు సంతకాల సేకరణ జరిగింది.

జ్యోతి భీమ్ భరత్

మహిళా కాంగ్రెస్



**అక్షర విజేత, చేవెళ్ల :** సామాజిక న్యాయం కోసం ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి పార్టీలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్ పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే ఈసందర్భంగా మాట్లాడుతు ఓట్ చోరీ కి వ్యతిరేక పోరాటానికి మద్దతుగా ప్రతి గ్రామంలో 100 సంతకాలు సేకరించామని ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ రాష్ట్రంలోనే మన జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని తెలుపుతూ రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో 20 వేల పైచిలుకు సంతకాల సేకరణ జరిగినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నుంచి నాయకులు మొదలు కార్యకర్తలు దాకా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేశారన్నారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మంగళవారం శ్రీనగర్ కాలనీ, ఎస్‌బిహెచ్ కాలనీ, కేశవనగర్ పరిధుల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన శ్రీనగర్ కాలనీ పోలింగ్ బూత్ నంబర్లు 303 నుండి 310 వరకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధి పథంలో కొనసాగించేందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం మీద నిలిచిన బిఆర్ఎస్ పాలనను బలపరచడానికి ప్రతి ఓటు కీలకమని పిలుపునిచ్చారు. ప్రచారంలో మాగంటి గోపీనాథ్ కుమార్తె దిశిర కూడా పాల్గొని ఓటర్లను కలిశారు. ప్రజలు ఉత్సాహంగా స్పందిస్తూ, బిఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజినీరింగ్ సూపరిండెంట్ దామోదర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు, స్థానిక కార్పొరేటర్ మన్నె కవిత గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, బూత్ ఇన్‌చార్జులు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నాట్య మయూరి అవార్డు తీసుకున్న చిన్నారి సాయి వర్షిత





**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని అల్లూరి సీతారామరాజు నగర్ లో గల తవకల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నాలుగో తరగతి చదువుతున్న సాయి వర్షిత ఇటీవల కాలంలో కరీంనగర్ కళాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీలలో నాట్య మయూరి అవార్డు 2025సంవత్సరం గాను గెలుచుకోవడం జరిగింది. అలాగే జాతీయస్థాయిలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో కూడా జాతీయస్థాయి నటరాజ అవార్డు గెలుచుకోవడం జరిగింది. చదువుతోపాటు కలల పట్ల ఇష్టమున్న విద్యార్థులను తవక్కల్ స్కూల్స్ యజమాన్యం ఎప్పుడు ప్రోత్సహిస్తుందని తవకల్ వ్యవస్థాపక అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. సాయి వర్షిత పాల్గొన్న ప్రతి పోటీలో గెలిచి పథకాలు సాధించి నందుకు,స్కూల్ కి అలాగే తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సాయి వర్షిత తల్లిదండ్రులు సురేష్ రాజమణి దంపతులకు సన్మానం స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బిక్షపతి, టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహిళా శక్తికి కొత్త గృహం... ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం...







**అక్షర విజేత పటాన్చెరు :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తన తండ్రి నందారం మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం తన సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ మహిళా భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పటాన్ చేరు నియోజకవర్గంలో ముదిరాజుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు.. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ తన తండ్రి జ్ఞాపకార్థం మేరకు సొంత నిధులతో ముదిరాజ్ మహిళా భవనాన్ని నిర్మించడం చాలా సంతోషమని ఆయన తెలిపారు.

**మహిళల ఐక్యతతో సమాజ అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు.**

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్ ముదిరాజ్, రమేష్ గౌడ్, మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు ముదిరాజులు మహిళలు పాల్గొన్నారు.

# చైనా-అమెరికా టారిఫ్ తగ్గాఫర్



**అక్షర విజేత :** డోనాల్డ్ ట్రంప్ అంటేనే ప్రపంచ దేశాల్లో టారిఫ్ లకు బ్రాండ్ అంబాసిడర్. తన టారిఫ్ ఫైట్ ను ఇప్పుడు చైనాతో కొనసాగిస్తున్నారు. భారత్ తో వాణిజ్య యుద్ధాన్ని కొనసాగించిన ట్రంప్... సైనా తో భారత్ వాణిజ్య ఒప్పందం చేసుకోవడంతో ఇప్పుడు చైనాపై విరుసుకు పడుతున్నారు. మొన్నటి వరకు ప్రపంచ బ్రాండ్ కోసం ఇమేజ్ కోసం పాటుపడిన ట్రంప్ నోబెల్ బహుమతి విషయంలో నిరాశకు ఎదురవడం ట్రంప్ వ్యవహార తీరుని మరోసారి కనబరుస్తున్నాయి. నోబెల్ బహుమతి కోసం ప్రపంచ దేశాలలో పరోక్షంగా ఒప్పుకునేలా టారిఫ్ ల రూపంలో హెచ్చరిస్తున్నారన్న సాంకేతాలు స్పష్టమవుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాల బాంబు పేల్చారు. చైనా దిగుమ తులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. ఈ టారిఫ్లు నవంబరు 1 నుంచి అమల్లోకి రానున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే చైనాపై 30 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. చైనా తయారీ వస్తువులు ఏ దేశం నుంచి దిగుమతి అయినా, చైనా ఏ ఉత్పత్తులు అమెరికాకు ఎగుమతి చేసినా సుంకాలు వర్తి స్తాయి " అని తన పోస్టులో వెల్ల డించారు. ఇది అన్ని దేశాలను ప్రభావితం చేస్తుందని, ఇందులో ఎలాంటి మినహాయింపు ఉండబోదని తెలిపారు. నవంబరు 1 నుంచి లేదా ముందుగానే ఈ టారిఫ్లు అమల్లోకి రావచ్చున్నారు. చైనా తీసుకునే తదుపరి చర్యలను బట్టి దీనిపై యూఎస్ నిర్ణయం ఉంటుందన్నారు. అమెరికాకు అరుదైన ఖనిజాలు ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్... భారీ సుంకాలు విధిస్తానంటూ హెచ్చరికలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ తో భేటీని రద్దు చేసుకుంటానంటూ బెదిరిం పులకు దిగారు. ఇది జరిగిన కొన్ని గంటలకే ట్రంప్ సుంకాల ప్రకటన చేయడం గమనార్హం. ఇక గతం లోనూ అమెరికా-చైనాల మధ్య వాణిజ్య యుద్ధం నడిచిన సంగతి తెలిసిందే. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరిగిన వాణిజ్య వివాదం తగ్గించే లక్ష్యంగా ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. కానీ ఓ కొలిక్కి రాలేదు. దక్షిణ కొరియాలో పర్యటనలో ఉన్న చైనా అధ్యక్షుడు జిన్పింగ్ ను కలుసుకోబోతున్నట్టు ఇటీవల ప్రకటించిన ట్రంప్... ఇప్పుడు ఆ ఆలోచన లేదని స్పష్టం చేశారు. అంటే చైనాతో ప్రస్తుతం ఎటువంటి సమాలోచనలు లేవనీ అన్నారు. అమెరికాకు రావల్సిన వనరులను చైనా తన్నుకునిపోయిందనీ అన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగవుతున్న వేళ చైనా ఇలాంటి నిర్ణయం తీసుకుంటారని తాను ఊహిం చలేదని ట్రంప్ అన్నారు. జిన్పింగ్ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రతరం చేయాల్సిందే అని నిర్ణయించిండ్రు. చైనా పై మరిన్ని ఆంక్షలు ఉంటాయని ప్రకటించిండ్రు. అమెరికా నుంచి చైనాకు సాఫ్ట్వేర్ ఎగుమతులపై ఆంక్షల వల్ల క్లౌడ్ కం ప్యూటింగ్, కృత్రిమ మేధరంగాల్లో తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. నిపుణులు పేర్కొంటున్నారు. ఇక చైనా ముఖ్యమైన ఖనిజ ఎగుమతులపై ఆంక్షలు విధిస్తే అమెరికా ఎలక్ట్రికల్ వాహన పరిశ్రమలు దెబ్బతింటాయనీ ట్రంప్ ఆందోళన. అయితే దాని తగ్గించుకునే మార్గం వేరొకలా ఉంటుంది. ట్రంప్ నిర్ణయం చైనాకే కాదు ఇతర దేశాల మిత్రుత్వానికి గండి పడే అవకాశం ఉంది. చైనా చర్యకు ప్రతి చర్య ముఖ్యం కాదు పరిష్కారమే ముఖ్యం. ఈనెల 31న దక్షిణ కొరియాలో జరిగే ఆసియా-పసిఫిక్ ఆర్థిక ఫోరం సమావేశాల్లో ట్రంప్-జిన్ పింగ్ కలిస్తే ఇరుదేశాలమధ్య ఉద్రిక్తతలు తగ్గే అవకాశం ఉన్నట్లే. ప్రస్తుతం ట్రంప్ నిర్ణయంపై చైనా సమాధానం కోసం వెయిట్ చేయాల్సిందే..

పట్ట. హరి ప్రసాద్, ఎడిటర్

ఫోన్: 8790 84 3009

# నూతన మున్సిపాలిటీలతో



సమగ్ర అభివృద్ధి..సంక్షేమం

ప్రతి ప్రభుత్వ శాఖలో జవాబుదారితనం పెరగాలి

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పౌర సేవ కేంద్రం ప్రారంభం..

నూతన మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి..





**పటాన్చెరు అక్షర విజేత :** పటాన్చెరు నియోజకవర్గంలో నగరీకరణ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామపంచాయతీలను అప్ గ్రేడ్ చేస్తూ నూతన మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని.. వీటి ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌర సేవా కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాబోయే తరాలకు మెరుగైన సౌకర్యాలు, అభివృద్ధితో కూడిన పట్టణాలను అందించాలన్న లక్ష్యంతోనే గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పెద్ద ఎత్తున నిధులతో పాటు సమీకృత అభివృద్ధి మున్సిపాలిటీల ద్వారా సాధ్యం అవుతుందని తెలిపారు. పౌర సేవ కేంద్రాల ద్వారా ప్రజలు నిత్యం ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కారం అందించేందుకు వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ శాఖలో జవాబుదారితనం పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. నూతన మున్సిపాలిటీలకు సైతం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో పరిపాలన సౌలభ్యం, సమీకృత అభివృద్ధి కోసం నూతనంగా ఐదు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం పదిహేను కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీల కంటే మెరుగైన పరిపాలన అభివృద్ధి మున్సిపాలిటీల ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 2047 విజన్ ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పైసాకు అకౌంటబిలిటీ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పౌర సేవ కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ఫల్గుణ కుమార్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభిప్రాయం ఆధారంగానే జిల్లా అధ్యక్షుల నియామకం



ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి నిమ్బల్కర్







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** పార్టీ పట్ల అంకితభావం, ప్రజాసేవా దృక్పథం, ప్రజాదరణ ఉన్న వ్యక్తినే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తామని ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి నిమ్బల్కర్ తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియను ప్రారంభించగా, తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ కసరత్తు వేగంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకానికి సంబంధించి కార్యకర్తల అభిప్రాయ సేకరణ కోసం అంజలి నిమ్బల్కర్ మంగళవారం మూసాపేట కైతలాపూర్ రోడ్‌లోని లియో ఫంక్షన్ హాల్‌లో కూకట్పల్లి నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజలి నిమ్బల్కర్ మాట్లాడుతూ అధికార కోసం కాదు, పార్టీ పట్ల నిజమైన నిబద్ధతతో పనిచేసే సీనియారిటీ, సిన్సియారిటీ కలిగిన నాయకులను మాత్రమే కాంగ్రెస్ గౌరవిస్తుంది, పార్టీ పదవులు అధిష్టానం ఆదేశాల ప్రకారం కాకుండా, కార్యకర్తల అభిప్రాయం ఆధారంగా నిర్ణయిస్తామని అన్నారు. అలాగే రాహుల్ గాంధీ సూచనల మేరకు దేశవ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, బూత్ స్థాయిల్లో ప్రజాస్వామ్య విధానంలోనే పదవుల కేటాయింపు జరుగుతోందని, ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత ప్రజాస్వామ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ ప్రజాధరణ ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎవరూ అణగదొక్కలేరు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ. 8 లక్షల చెక్కును నేను స్వయంగా బాధితుడి ఇంటికే వెళ్లి అందజేశానని చెప్పారు. అలాగే యువతకు ఉద్యోగాల కల్పన, విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే దిశానిర్దేశం చేస్తోందన్నారు. నాయకులుగా ఎదగాలంటే ప్రజా సమస్యలపై పోరాటం చేసి, ప్రజల్లో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, స్థానిక నాయకులు ప్రభుత్వ స్థలాలు, చెరువులను కబ్జా చేసి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారని ఆయన విమర్శించారు. ఈ సమావేశం అనంతరం అంజలి నిమ్బల్కర్ కార్యకర్తలతో వ్యక్తిగతంగా మాట్లాడి అభిప్రాయాలు సేకరించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కూకట్పల్లి మాజీ అసెంబ్లీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, తూము వినయ్ కుమార్, జిహెచ్‌ఎంసి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, అలాగే సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కర్క పెంటయ్య, సంజీవరావు, గంధం రాజు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ విభాగాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్తీ మద్యానికి కేరాఫ్ అడ్రస్ ఆంధ్ర ప్రదేశ్....

మాజీ మంత్రి రాజా.






**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కల్తీ మద్యానికి ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ గా మారిందని మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ధ్వజమెత్తారు. ప్రతి వంద కిలోమీటర్లకు ఒక కల్తీ మద్యం ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని అన్నారు. ప్రతి మూడు బాటిళ్లలో ఒక బాటిల్ నకిలీ మద్యం బాటిలేనని చెప్పారు. కల్తీ మద్యం వ్యవహారంపై వైసీపీ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా సోమవారం తుని పట్టణంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయం వద్ద మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. కల్తీ మద్యం వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సీఐ కి మాజీ మంత్రి దాడిశెట్టి రాజా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజా మీడియాతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ విచ్చలవిడిగా సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వ పెద్దల ఆధ్వర్యంలో వారి కనుసన్నలలోనే కల్తీ మద్యం తయారీ జరుగుతుండడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని పేర్కొన్నారు. మద్యం తాగుతున్న వాళ్లు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా తమ ఆరోగ్యంపై ఆందోళన చెందుతున్నారని చెప్పారు. కల్తీ మద్యం కేసులో నిందితులను వదిలి పెట్టేందుకు అప్పుడే కూటమి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు మొదలు పెట్టారని రాజా ఆరోపించారు. నకిలీ మద్యం వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేసిన సిట్ వల్ల ఒరిగేదేమీ లేదని కూటమి ప్రభుత్వానికి ధైర్యం ఉంటే తక్షణమే సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ కల్తీ మద్యం అంశంపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని తక్షణమే ఆయా పార్టీలు తమ వైఖరి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేత యనమల కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప గుడి భూ వివాదం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో పరిష్కారం

ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన

మంచాల కురుమ సంఘం పెద్దలు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలం మంచాల గ్రామంలో కుర్మకులస్తులకు చెందిన బీరప్పగుడి నిర్మాణం భూవివాదంలో చిక్కుకొని పది సంవత్సరాలు అవుతుంది. బీరప్పగుడి భూవివాదం పరిష్కారం కోసం మంచాల కురుమ సంఘం పెద్దలు మంచాల మాజీఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నివాసానికి వెళ్లి డిసిబి చైర్మన్, కొత్త కుర్మ సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్త కుర్మ శివకుమార్, మంగమ్మ ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్యలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసి మంచాల బీరప్ప గుడి భూవివాదం గురించి ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పంచిన ఎమ్మెల్యే రంగారెడ్డి ఎవరైతే బీరప్ప గుడి వివాదంలో అడ్డుగా ఉన్నారో వారితోమాట్లాడి బీరప్ప గుడి భూవివాదం పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా మంచాల గ్రామం కురుమ కులస్తులు మాట్లాడుతూ గత పది ఏళ్ల నుండి పరిష్కారం కానీ బీరప్పగుడి భూవివాదం పరిష్కారం చేసినందుకు మంచాల కురుమ సంఘం పెద్దలు, కులస్తులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరప్ప గుడి నిర్మాణానికి భూదానం చేసిన భూదాతలు కోడిగంటిరాంరెడ్డి కోడిగంటి కరుణాకర్ రెడ్డిబీరప్పగుడి ఆలయ కమిటీ సభ్యులు కురుమ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి నియోజకవర్గ డిసిసి అధ్యక్షునిగా తిరిగి కైలాస్ శ్రీనివాసరావును ఎన్నిక చేయాలి







## ఏకగ్రీవంగా తీర్మానం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, నియోజకవర్గ ముఖ్య నాయకుల సమక్షంలోనే కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు ఏకగ్రీవంగా కైలాస్ శ్రీనివాస్ రావును ఎంపిక చేస్తూ తీర్మానం చేశారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కోసం కామారెడ్డి నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం కామారెడ్డి పట్టణ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. అధ్యక్ష పదవి కోరుకునే వారి ద్వారా దరఖాస్తులకు ఆహ్వానించారు. ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాన్ని స్వీకరించారు. మండల అధ్యక్షులు ,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు ఏకగ్రీవంగా కైలాస్ శ్రీనివాస్ రావును ఎంపిక చేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన కైలా శ్రీనివాసరావు తిరిగి నియమించాలని నియోజకవర్గం మొత్తం కోరిందని, అయితే కైలాస్ శ్రీనివాసరావు మార్చాలని నిర్ణయిస్తే ప్రభుత్వం ఏదైనా మంచి అవకాశం కల్పించిన తర్వాతే ఆయనను మారుస్తామని స్పష్టం చేశారు. సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమం ఇది పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికి దేశవ్యాప్తంగా యువత, మహిళలు, అన్నగారిన వర్గాల గొంతుక వినిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజల కోసం పోరాడుతుంది అని చెప్పారు. ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కులం, మతం సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందని ఆయన చెప్పారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గము తాలూకా, మునిసిపాలిటీ మునిసిపల్ వార్డులను సందర్శించి, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో సంప్రదించి, కొత్త స్థానిక నాయకులను నియమిస్తారు. యువకులు, విద్యావంతులు సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. అది ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి



తీసుకుంటాం మాపర్యటన తర్వాత, నియామకాలను ఖరారు చేయడానికి రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పించబడతాయి. రాజ్యాంగ విలువలు, రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ నాలుగు నియోజకవర్గాల అభిప్రాయాలు తీసుకుని ఎవరైనా అధ్యక్ష పదవి కావాలనుకునేవారు తమ దరఖాస్తులను సమర్పించాలని కోరుతాం అందరూ పాతవారినే కోరుకుంటే తిరిగి ఆయనని ఎన్నుకునే అవకాశం కూడా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్, చంద్రకాంత్ రెడ్డి, జిల్లాలోని పలు మండలాధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# రవీందర్ యాదవ్ ను సత్కరించిన మల్లిబాబు యాదవ్, సింహాద్రి యాదవ్





**అక్షర విజేత ఖమ్మం:-** అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగి, రాజ్యాలేలిన యాదవ కులం నేడు ఎవరికి వారే యమునా తీరిగా ఉండటం వలన, ఐక్యత లోపించడం వలన యాదవులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందలేకపోతున్నామని తెలిపారు. తెలంగాణలో బీసీలలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి రాజకీయంగా ప్రాధాన్యత లేకుండా పోయిందని, ఇంకా అలాంటి అవకాశవాద రాజకీయాలకు ఆస్కారం ఇవ్వకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాలు పార్టీలు వర్గాలకు అతీతంగా మన యాదవులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, దానికి గాను ఈనెల 17 వ తారీఖున జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ కు హైదరాబాదులో దాదాపు రెండు లక్షల మంది పాల్గొంటున్నారని, అ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుండి భారీ ఎత్తున యాదవులు తరలిరావాలని కోరారు. ఎన్నికల అనంతరం ఎంతో చైతన్యము గల ఖమ్మం జిల్లాకు తప్పకుండా వస్తానని నవీన్ యాదవ్ చింతల రవీందర్ యాదవ్ తెలిపారని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, రాజు యాదవ్, తుప్పాతి రవి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీహాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ మ్యాప్ పరిశీలించిన జిల్లా కలెక్టర్





**అక్షర విజేత ఖమ్మం:-** సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ భవనాల నిర్మాణ మ్యాప్ లను పరిశీలించి, ఆర్ అండ్ బీ అధికారులు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

ఖమ్మం రూరల్ మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, భవనాలు, కావాల్సిన వసతుల నమూనా తయారు చేయాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు, ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. మండల కార్యాలయ సముదాయానికి అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో పొందుపర్చాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్%డ%బీ డిఇ భగవాన్, ఏఇ కోటేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే ఇల్లు గుల్ల చేసిన దుండగులు

### 11 తులాల బంగారం, 70 వేల నగదు అపహరణ.

### పోలీసులు నిందితులను గుర్తించి మాకు న్యాయం చేయాలి...ఎల్లమోని రవీందర్.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇంట్లో ఎవరూ లేని సమయంలో చూసి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి 11 తులాల బంగారం 70 వేల నగదు గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయవాడ రోడ్డులో సోమవారం సాయంకాలం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎలమోని రవీందర్ ముదిరాజ్ తండ్రి బాలయ్య తన నివాసంలో తల్లి భార్య పిల్లలతో ఉంటున్నాడు సోమవారం రవీందర్ భార్య మంగ, తల్లి రత్నమ్మతో కలిసి నగరంలోని నేరేడ్ మేట్ లో గల తన సోదరి ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో అతని కుమారుడు కార్తీక్ ఇంట్లోనే ఉన్నాడు కార్తీక్ సోమవారం మధ్యాహ్నం 3గంటల 30 నిమిషాల సమయంలో ఇంటికి తాళం వేసి తమ వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. సాయంత్రం 5గంటల సమయంలో రవీందర్ ఊరు నుండి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడం అల్ మర వద్ద చిందరవందరగా పడి ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించామన్నారు. రెండు చిన్న నక్లెస్లులు, ఒక పెద్ద నక్లెస్, రెండు ఉంగరాలు, 70 వేల వరకు నగదు దోచుకెళ్లారని పోలీసులు నిందితులను గుర్తించి వెంటనే న్యాయం చేయాలని వేడుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఈనెల 18న జరగబోయే బంద్‌ను విజయవంతం చేయండి.బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ



**అక్షర విజేత మునగాల:-** బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఇనుగుర్తి వెంకటరమణ చారి ..... బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య బిసి యువ నేత డాక్టర్ ర్యాగ అరుణ్ పిలుపుమేరకు ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునిస్తున్నట్లు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఇనుగుర్తి వెంకటరమణాచారి..... మాట్లాడుతూ జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ అధిక రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని మంగళవారం నాడు ఎమ్మెస్ కాలేజ్ ఆడిటోరియంలో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ లేకపోవడం వలన సామాజిక వెనకబాటుకు గురవుతున్నారని మండల కమిషన్ సిఫార్సుల మేరకు బీసీలకు దేశవ్యాప్తంగా రాష్ట్రాల వ్యాప్తంగా 50% పైగా రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు బీసీలు ఇప్పటికైనా చైతన్య గా ఉండి రాజ్యాధికార ఉద్యమంలో పాల్గొనాలని ఉన్నారు 18న జరగబోయే బందులో వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు తదితర రంగాల వారు స్వచ్ఛందంగా బందులో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొక్కు వీరయ్య వేట శివాజీ బత్తుల రాంబాబు వాడపల్లి నరేష్ సతీష్ ముదిరాజు వీరేందర్ గౌడ్ నరేష్ చారి శ్రీకాంత్ వర్మ నవీన్ నాయుడు మహేష్ నేత తదితరులు పాల్గొన్నారు

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి (2) రోజుల జైలు శిక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ కేంద్రంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోధన్ పట్టణంలోని షక్కర్ నగర్ కు చెందిన సయ్యద్ ఇషాక్ అనేవ్యక్తి మద్యం సేవించి బండి నడుపుతూ పట్టుబడగా అతడిని కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ 2 రోజుల జైలు శిక్ష విధించారని ఎస్ఐపి ఎం.గంగాధర్ తెలిపారు. సోమవారం స్థానిక వర్ని చౌరస్తా దగ్గర 5టౌన్ ఎస్ఐపి ఎం.గంగాధర్ తన బృందంతో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా బోధన్ పట్టణంలోని షక్కర్ నగర్ కు చెందిన సయ్యద్ ఇషాక్ అనేవ్యక్తి మద్యం సేవించి బండి నడుపుతూ పట్టుబడగా అతనిని బ్రీత్ అనలైజర్ ద్వారా చెక్ చేసి మద్యం సేవించినట్లు నిర్ధారించి, కోర్టులో మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశ పెట్టగా విచారణ అనంతరం రెండు రోజులు జైలు శిక్షవిధించారని, అనంతరం జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. వాహదారులు మద్యం సేవించి వాహనాలను నడపకూడదని ఆయన సూచించారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

### గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



**అక్షర విజేత గజ్వేల్ :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలిఅని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్అన్నారు. అనేక కష్టాల నడుమ ఆరుగాలం శ్రమించి పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేసే కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు మక్కలు కొనుగోలు చేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మొక్కజొన్న పంట కోతకు వచ్చి రోడ్లపై మక్కలు ఆరబోసి మద్దతు ధర కోసం ఆశగా ఎదురుచూస్తున్న రైతులకు నిరాశనే ఎదురవుతుందని అన్నారు.అకాల వర్షాలతో పంట సరైన దిగుబడి రాక బాధ పడుతున్న రైతులకు బహిరంగ మార్కెట్లో ధర లేకపోవడం పంటను కోసి పదిహేను రోజులు దాటినా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కేంద్రప్రభుత్వం మో క్కజొన్నలకు క్వింటాలుకు 2400 రూపాయలు ధర నిర్ణయించినప్పటికీ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల రైతులు బహిరంగ మార్కెట్లో ధర తక్కువగా ఉండడం వల్ల క్వింటాలుకు 400-500రూపాయలు రైతులు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు.ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల గానీ, వ్యవసాయంపట్ల గానీ ప్రాధాన్యత లేదని నిరూపితం అయిందన్నారు.రైతులు ఒకవైపు యూరియా కోసం పడరాని పాట్లు పడిన రోజులు మరువక ముందే మరోవైపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుందని అన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్నా వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందించి కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన %ఎతీం% పార్టీ ఆధ్వర్యంలో పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు ఉమర్, శివకుమార్, నిజామోద్దీన్ తదితరులు ఉన్నారు.

# న్యూసెన్స్ చేసిన వ్యక్తికి 7రోజుల జైలు శిక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ కేంద్రంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం నాడు సీతారాం నగర్ కి చెందిన సిర్పా సుధాకర్ అను వ్యక్తి న్యూసెన్స్ చేయడంతో పెట్టీ కేసు నమోదు చేసి , కోర్టు యందు ప్రవేశ పెట్టగా మేజిస్ట్రేట్ ఏడు రోజులు జైలు శిక్ష విధించారని ఎస్ఐపి ఎం.గంగాధర్ తెలిపారు.



# అల్లు అర్జున్ ఫ్యాన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సురేష్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సినీ నటుడు అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా యేండల సురేష్ నియమితులైయ్యారు. ఇంతకుముందు సురేష్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తన నియామకానికి కృషి చేసిన బన్నీ వాసుకు, శరత్ లకు సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# 52వ డివిజన్ లో కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ





**అక్షర విజేత ఖమ్మం:-** స్థానిక 52 మరియు 58 వ డివిజన్ల నందు వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు నగర మేయర్ పునుకొల్లు నీరజ , పాలనాధికారి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్ చార్జ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, డివిజన్ నాయకులు సోమిరెడ్డి ఉపెందర్ రెడ్డి,నల్లమల్ల వేణు, కుంచెపు ఆశయ్య, గడ్డం వెంకటయ్య,బాబుసీతమ్మ,మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యనమలను మర్యాదపూర్వకముగా కలిసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం టిడిపిక్యాంప్ కార్యాలయం తేటగుంట లో మాజీ ఆర్థిక మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడిని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మర్యాదపూర్వకంగా కలిశారు.తేటగుంట క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఆమె యనమలతో బేటీ అయి ప్రత్తిపాడు నియోజకవర్గంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు.ఈసందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ సంస్థాగత వ్యవహారాలపై చర్చించారు.ఈసమావేశంలో సీనియర్ నేతలు చింతంనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్,యనమల లక్ష్మణరావు, చిటికెల శ్రీనివాసరావు అరిగెల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**అక్షరవిజేత,. ఏలూరు:-** స్థానిక జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను మంగళవారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఈవిఎం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశించారు. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటి కప్పుడు గౌడౌన్ క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ సూపరింటెండెంటు కె.చల్లన్నదొర, తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్

కృష్ణ మోహన్

బీజేవైఎం చేవెళ్ల మండలం ఉపాధ్యక్షులు.



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ వార్డులో గల పామేనా గ్రామ రాజకీయలలో కీలక పరిణామం చోటుచేసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ విడి బీజేపీ చేరానున్నారని బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కృష్ణ మోహన్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇద్దరు ప్రముఖ కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరనున్నారని తెలిపారు బీజేపీలో కష్టపడి పనిచేస్తే తప్పక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకెళ్తోందని, కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై వీరు బీజేపీలో చేరారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణం తప్ప కాంగ్రెస్ ప్రజలకు చెప్పిన వాగ్దానాలేవీ నెరవేర్చలేదని ఆమె మండిపడ్డారు. ముఖ్యంగా బీసీల జనాభా గణనలో తప్పులు చోటుచేసుకున్నాయని, ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన ప్రజలకు నచ్చడం లేదని, రోజురోజుకు అసంతృప్తి పెరుగుతోందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని ప్రజలు మరోసారి మార్పు కోరుకుంటున్నారని, రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ విజయాన్ని సాధించడం ఖాయమని అయన ధీమా వ్యక్తం చేశారు.

## ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన ఇద్దరిపై కేసు నమోదు.....



**అక్షర విజేత కోటనందూరు. :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాలు ఇస్తామని డబ్బు తీసుకొని తప్పుడు నియామకం ఉత్తర్వులు ఇచ్చి మోసం చేసిన ఇద్దరు పై కేసు నమోదు చేసినట్లు కోటనందూరు ఎస్సై టి రామకృష్ణ తెలియజేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాలతో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు పర్యవేక్షణలో తుని సిఐ ఆధ్వర్యంలో ఎస్సై రామకృష్ణ తన బృందంతో విచారణ చేయగా తెలిపిన వివరాల ప్రకారం బొద్దవరం గ్రామానికి చెందిన మళ్ల మల్లేశ్వరరావు, తుని పట్టణానికి చెందిన కసిరెడ్డి దుర్గారత్నం అను ఇరువురు కలసి బొద్దవరం గ్రామానికి చెందిన గెడ్డం ప్రేమ్ కుమార్ వద్దనుండి 2,80,000, ఎస్ ఆర్ పేట గ్రామానికి చెందిన రుత్తల రాజు వద్ద నుండి 2,80,000, నాతవరం మండలం ఎస్బి పట్నం గ్రామానికి చెందిన పొట్నూరి శివకుమార్ వద్ద నుండి 4,30,000 మరియు వివిధ వ్యక్తుల నుండి సుమారు 25 లక్షల వరకు సేకరించి నకిలీ నియామక ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలియజేశారు. విషయం తెలుసుకున్న బాధితులు పోలీసు వారికి ఫిర్యాదు చేశారని ఈ కేసు విషయంలో దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలియజేస్తూ, యువత ఎవరూ ఇటువంటి మోసగాళ్లను నమ్మ వద్దని, ఎవరైనా ఇలాంటి వ్యక్తులు మీ దగ్గరకు వస్తే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని మరియు ప్రజల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

## బిళ్లనందూరు మరియు ఇండుగపల్లి రెవిన్యూ గ్రామలలో మామిడి, జీడి మామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు....



ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వెంకట నరసింహారావు.






**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం మామిడి, జీడి మామిడి తోటల్లో కేవలం పూతకాయ దశలోనే కాకుండా పంట అనంతరం నుండి సస్యరక్షణ, సమగ్ర ఎరువుల యాజమాన్యం, కొమ్మల కత్తిరింపు వంటి చర్యలు చేపట్టినట్లయితే నాణ్యమైన పంట దిగుబడి పొందవచ్చని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు తెలిపారు. మంగళవారం నాడు కోటనందూరు మండలం ఇందుగుపల్లి, బిల్లనందూరు గ్రామాల్లో జరిగిన రైతు అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై, రైతులకు సస్యరక్షణపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారిణి శ్రీమతి ఎన్ .సుజాత , వీ హెచ్ఏలు శ్రీను, శ్రీలేఖ, సాయి, గ్రామ పెద్దలు బయలుపూడి శ్రీరామ్మూర్తి, గాది రాము, అభ్యుదయ రైతులు నక్క శ్రీను, పెద్దిరెడ్ల రంగ తదితరులు పాల్గొన్నారు. డా. నరసింహారావు మాట్లాడుతూ మామిడిలో చీడపురుగుల నివారణకు, నవంబర్లో వేప నూనె 5. మిల్లీలు , కార్బన్డిజం 1 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. డిసెంబర్లో ఇమిడాక్లోప్రోడ్ 0.3 మి.లీ , జనవరిలో లామడా సైహలోత్రిన్ 2. 0 మి.లీ ంనీటిలో కరిగే గంధకం 3 గ్రా, ఫిబ్రవరిలో పిప్రోనిల్ 2. మి లీం మోనొకోజిబ్ 3 గ్రా. పై మందులు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేస్తే చాలా రకాల పురుగులు నివారణ చేయబడతాయని తెలిపారు. కొమ్మల కత్తిరింపు ఎరువుల వేత నీటి యాజమాన్యం చేపట్టాలన్నారు. జీడిమామిడి లో కొత్త చిగురు వేసేటప్పుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి లీ, పూత సమయంలో లామడా సైహలోత్రిన్ 2 మి.లీ , బటాణి గింజ దశలో ప్రొఫెనోఫాస్ 2 మి లీ, కార్బన్డిజం 1 గ్రా, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అనంతరం క్షేత్ర సందర్శన లో భాగంగా, కొబ్బరి తోటల్లో ఎర్రముక్కు పురుగు ఆశించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు.

## జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



ప్రమాద నివారణకు సమగ్ర చర్యలు%-%మాక్ డ్రిల్లులు, భద్రతా మాన్యువల్ తప్పనిసరి

ఫ్యాక్టరీలు భద్రతా ప్రమాణాలు పర్యవేక్షణ వ్యవస్థ, నోడల్ ఏజెన్సీస్లు ఏర్పాటు చెయ్యాలి

జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



**అక్షరవిజేత., ఏలూరు:-** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా స్థాయి పారిశ్రామిక భద్రతా కమిటీ మరియు క్రైసిస్ గ్రూపులు కమిటీ సమావేశాన్ని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్, సేఫ్టీ అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో ఏ కేటగిరి 04, బి 1 కేటగిరి 26, బి2 కేటగిరి 06 మొత్తం 36 పరిశ్రమలు మీద భద్రత ప్రమాణాలపై సుదీర్ఘంగా చర్చించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు**

కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఫ్యాక్టరీకి తప్పనిసరిగా భద్రతా అధికారిని నియమించి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను అమలు చేసి రొటీన్ గా మాక్ డ్రిల్లు నిర్వహించాలన్నారు. భద్రతా వృత్తాలు, జోన్లు ఏర్పాటు చెయ్యాలని, ప్రజలు కూడా ప్రమాదాలు జరిగే సమయంలో అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. వార్షిక భద్రతా శిక్షణ క్యాలెండరు, భద్రతా మాన్యువల్, భద్రతా బుక్లెట్ ద్వారా కార్మికులకు అవగాహన కల్పించడం, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించడం జరగాలన్నారు. ఎమర్జెన్సీ అలారం సిస్టమ్ సజావుగా పనిచేయడం, సెన్సర్ యాక్టివేషన్ ద్వారా జిల్లా అధికారులను అప్రమత్తం చేయడం వంటి అంశాలను పగడ్బందీగా అమలు చెయ్యాలని ఆదేశించారు. భద్రతా చర్యలుపై ప్రతి ఫ్యాక్టరీ 30 రోజుల్లోగా పూర్తి నివేదికను సమర్పించాలని, ఈ నెలలో ప్రతి ఫ్యాక్టరీలో మాక్ డ్రిల్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఇందులో ఆన్-సైట్ మరియు ఆఫ్-సైట్ భద్రతా చర్యలు, మాక్ డ్రిల్ ఫలితాలు, హెచ్చరిక వ్యవస్థ పనితీరుపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి నివేదికలు అందజేయాలన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే ఆటోమేటిక్ అలారం మరియు ఎస్ ఎమ్ ఎస్ సిస్టమ్ ద్వారా సంబంధించిన అధికారులు వెంటనే అప్రమత్తం కావలసిన వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలు కేంద్రం జియం పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె. కృష్ణమూర్తి, ఐటిడిఏ పివో కె. రాములు నాయక్, ప్రాంతీయ కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేంద్రబాబు, జిల్లా మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య, జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి యస్.బి. శేఖరు, వివిధ శాఖల అధికారులు, వివిధ పరిశ్రమలు సేఫ్టీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం 26,000 ఇవ్వాలి...

సిఐటియుమండల కార్యదర్శి పద్మ.





**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలంలో నూకాలమ్మ తల్లి గుడి వద్ద మండల మహాసభ జరపడం జరిగింది 9 రంగాలతో 18 మంది సభ్యులతో. సిఐటియు మండల కమిటీ వేయడం జరిగింది ఈ కింద కమిటీ నూతనంగా ఎన్నిక అయ్యింది కన్వీనర్ ఎస్కే పద్మ కో కన్వీనర్ ముక్కుడుపల్లి బాబారావు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా సీనియర్ నాయకులు కే సత్తిరాజు మాస్టారు హాజరయ్యారు ఈ సమావేశంలో కే సత్తిరాజు మాస్టారు ముక్కుడుపల్లి బాబారావుగారు ఎస్కే పద్మ మాట్లాడుతూ కనీస వేతనం 26 వేలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేశారు.కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లు రద్దుచేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని . బ్రిటిష్ వాడితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోట్లు తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఒకరి దయతో వచ్చినవి కాదని, వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. 3 నల్ల చట్టలతో రైతులను, 4 లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోడీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మెల ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ప్రభుత్వ రంగంలో పనిచేసే కార్మికులు ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు ట్రాన్స్పోర్ట్ భవనిర్మాణం కార్మికులు జీడి పిక్కల కార్మికులు స్కూలు ఆయాలు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కోటనందూరు అంగన్వాడి సెక్టర్ లీడర్స్ రవణమ్మ పద్మ లీల లోవ కుమారి శ్రీదేవి,ఆశారంగం మండల అధ్యక్షులు మరియారత్నం, వెంకటలక్ష్మి సత్యవతి దేవుడమ్మ అమ్మోజి అప్పల నరస వెంకటలక్ష్మి బొజ్జ నూకరాజు. లోవరాజు ట్రాన్స్పోర్ట్ రంగ రూపీ బాయ్ , విజ్జం సత్తిబాబు శేఖర్ ముసలయ్య వరినీయ, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు





**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క :**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు ఈ వీ.సీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు రజిత, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగురావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్‌లో యువ రైతు ఆత్మహత్యాయత్నం కలకలం





**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ఉదయం ఓ యువ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. దుండిగల్ తండా%-%1కు చెందిన యువ రైతు సిద్ధు సర్వే నంబర్లు 148, 150లో ఉన్న భూదాన్ భూములపై తన పేరుతో పట్టా, పాస్‌బుక్స్ జారీ చేయాలని కోరుతూ గత కొద్ది రోజులుగా తహసీల్దార్ కార్యాలయాన్ని చుట్టూ తిరుగుతున్నాడు.సిద్ధు తెలిపిన వివరాల ప్రకారం, తనకు సంబంధించి కోర్టు ఆదేశాల కాపీని రెవెన్యూ అధికారులకు ఇప్పటికే అందజేశానని, అయినప్పటికీ అధికారులు భూమి సర్వే చేయకుండా ఆలస్యం చేస్తున్నారని, సర్వే కోసం రూ.6 లక్షలు లంచం కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాక, తన భూమిని ఓ పెద్ద నిర్మాణ సంస్థకు కట్టబెట్టేందుకు అధికారులు కుట్ర చేస్తున్నారని కూడా ఆరోపించాడు.ఈ నేపథ్యంలో, కార్యాలయంలో ఉన్న సిబ్బందితో వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. తీవ్ర మనస్తాపానికి గురైన సిద్ధు, కార్యాలయం ఎదుటే తనతో తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిమీద పోసుకుని, చేతిలో లేఖ చూపిస్తూ "రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగానే తాను ఈ దారుణానికి పాల్పడుతున్నాన"ని ప్రకటించాడు.అయితే, అక్కడి సిబ్బంది మరియు స్థానికులు అతడిని అడ్డుకుని ఆత్మహత్యను నివారించారు. వెంటనే సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతును కాపాడి, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనతో దుండిగల్ తహసీల్దార్ కార్యాలయం పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది.దుండిగల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పార్టీ క్రమశిక్షణే ప్రమాణం

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపికపై

అభిప్రాయ సేకరణ

పాలేరు నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు

సేకరించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు.







**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ:-** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం మంగళవారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ... జిల్లాలో అందరికీ ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగాయి. ఉదయం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో ఉన్న అమ్మ ఫంక్షన్ హాల్లో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం మండలాల బ్లాక్ కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. పార్టీ భవిష్యత్ దిశ, క్రమశిక్షణ, నాయకత్వం అవసరాలపై నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. మధ్యాహ్నం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్లో నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మరో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్ర జినీ, పీసీసీ అబ్జర్వర్లు పాల్గొని నాయకులతో సమీక్ష జరిపారు. అభిప్రాయ సేకరణ అనంతరం పరిశీలకులు మాట్లాడుతూ... డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోదయోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు. పార్టీ ఐక్యతను కాపాడుతూ, త్యాగం చేసిన, ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ సమావేశాల్లో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో బల్క్ డ్రగ్ వర్కే వద్దంటే వ్యర్థ జలాలకు టెండర్లేమిటి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

ఎం.అప్పలరాజు

మత్స్యకారులను నిలువునా మోసం చేస్తున్న

ప్రభుత్వాలు

బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దని గత 31 వ రోజుకు చేరిన

మత్స్యకారుల ఆందోళన

నీళ్లు నములుతున్న పాలక పక్షాలు

పాలనాధికారులుజి



**అక్షర విజేత నక్కపల్లి :** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో గల రాజయ్య పేట వద్ద ఏర్పాటుచేయతల పెట్టిన బల్క్ డ్రగ్ వర్కు వద్దని మొర పెట్టుకుంటుంటే ఆ కంపెనీ వ్యర్థ జలాలను సముద్రంలో విడిచిపెట్టడానికి టెండర్లుకు నోటిఫికేషన్ జారీ చేయడం దేనికని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక ఉద్యమకారుడు ఎం.అప్పలరాజు సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దని గత 31 వ రోజులుగా మత్స్యకారులు ఆందోళన చేస్తున్నప్పటికీ తదుపరి చర్యలు దేనికని ప్రభుత్వాన్ని నిలదీశారు. బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు పేరుతో తీర ప్రాంత అమాయక ప్రజల ప్రాణాలను హరించే ప్రభుత్వ మోసాలను మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఇక్కడ జరుగుతున్న బల్క్ డ్రగ్స్ పార్క్ పనులు ఆపించాలని రాష్ట్ర హోం మంత్రిని, అనకాపల్లి జిల్లా కలెక్టర్ ను కోరిన మీదట పనులు ఆపిస్తామని చెపుతూనే రెండో వైపు ఇక్కడ ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్స్ పార్క్ లో ఏర్పాటు చేసే కంపెనీలలో వాడే 5.27 మిలియన్ లీటర్ల వ్యర్థ రసాయన జలాలను( మెరైన్ అవుట్ పాల్ ) సముద్రంలోకి వదలడానికి అక్టోబర్ 27 వ తేదీన ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ టెండర్లు పిలవడానికి నోటిఫికేషన్ జారీ చేయడం ఎంత వరకు సమంజసమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ప్రశ్నించారు చేశారు. కోస్టల్ రెగ్యులేటెడ్ జోన్ (సీఆర్జెడ్), కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ అనుమతులు లేకుండా ఏవిధంగా టెండర్లు పిలుస్తారని నిలదీశారు. బల్క్ డ్రగ్స్ వంటి అతి ప్రాణాంతకమైన పరిశ్రమల కుంటిసాకుతో తీర ప్రాంత అమాయక మత్స్యకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలువునా మోసం చేస్తున్నా పాలక పక్షాలు, పాలనాధికారులుజి నీలు నములు తున్నారన్న వేదనను ఆయన వ్యక్తం చేశారు. గత 31 రోజులుగా చేపల వేట సహా ఎటువంటి పనులకు వెళ్ళకుండా ఆందోళన చేస్తున్న మత్స్యకారుల మనోభావాలు, అభిప్రాయాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా వ్యర్థ రసాయన జలాలు తరలించడానికి టెండర్లు పిలవడం మత్స్యకారులను మోసగించడమే అవుతుందని నినదించారు. వెంటనే మెరైన్ అవుట్ పాల్ టెండర్లు నోటిఫికేషన్ రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు.

# నాయి బ్రాహ్మణుల సంక్షేమంకోసం యూత్ కమిటీ పాటుపడాలి




నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం

నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి

గుండ్లపల్లి శ్రీనివాసరావు

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం

టౌన్ యూత్ కమిటీ ఎన్నిక

ఖమ్మం టౌన్ యూత్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా

అద్దంకి రవి, దోమకొండ మధు.





**అక్షర విజేత ఖమ్మం:-** నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం టౌన్ యూత్ కమిటీ నాయి బ్రాహ్మణుల సంక్షేమాభివృద్ధి కోసం పాటుపడాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం నగరంలోని నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో మంగళవారం నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం టౌన్ యూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం టౌన్ యూత్ ప్రెసిడెంట్ గా అద్దంకి రవి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా గుండ్లపల్లి నరేష్, సురభి కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ గా జూలూరు మహేష్, జనరల్ సెక్రటరీ గా దోమకొండ మధు, సెక్రటరీ గా ఆలేటి రవితేజ, యూత్ కోశాధికారిగా జూలూరి నాగరాజు, యూత్ ప్రచార కార్యదర్శిగా యలమందల నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, నగర కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


# పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు

డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి

భట్టి విక్రమార్క మల్లు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంపై వీడియో కాన్ఫరెన్స్

ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం.








**అక్షర విజేత ఖమ్మం:-** బకాయిల కోసం తరగతి గదుల నుంచి పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం మంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకంపై, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం క్రింద ప్రైవేటు పాఠశాల యజమానులు వారి పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని, విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు కట్టమని అడగటం, విద్యార్థులను బయటకు పంపడం వంటి వాటికి పాల్పడితే తీవ్రంగా పరిగణించి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యజమానులతో సమావేశమై పిల్లలను ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. విద్యారంగంపై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, బకాయిల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ క్రింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులను దృష్టిలో ఉంచుకొని పిల్లలను ఇబ్బంది పెట్టకూడదనే నిబంధన ఉంటుందని అన్నారు. పిల్లలను బయటకు పంపడంపై తీవ్రంగా పరిగణించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా హక్కు చట్టం నిబంధనలను కలెక్టర్ లు పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ పిల్లలను అవసరమైతే మరో బెస్ట్ అవైలబుల్ స్కూలుకు వెంటనే బదిలీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీక్ష లో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దసరా తర్వాత పిల్లల అటెండెన్స్ గమనించాలని, సంబంధిత పాఠశాల యజమానులతో చర్చించి పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ పరిపాలన అధికారి ఏ. నారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాగజనగర్లో కుమురం భీమ్ 85వ వర్ధంతి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్లోని డాడా నగర్ చౌరస్తాలో గల కుమురం భీమ్ విగ్రహం వద్ద ఆయన 85వ వర్ధంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. విగ్రహానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, కుమురం భీమ్ ఆశయాలతో ఐక్యమత్యంతో ముందుకు సాగాలని, ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# పేట చెరువు పర్యాటక అభివృద్ధి కొరకు మ్యాప్ పరిశీలన






**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని మామునూరు పేట చెరువును పర్యాటక అభివృద్ధి కేంద్రంగా చేయాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 4.86 కోట్లు నిధులు మంజూరు చేయటం జరిగింది. దానిలో భాగంగా మంగళవారం సంబంధిత శాఖ అధికారులు డిఇఎన్ రామకృష్ణ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మాజీ సర్పంచి మారాబత్తుల మోహన్ రావు తో కలిసి పనులకు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించారు.అనంతరం బండారు నరసింహారావు మాట్లాడుతూ త్వరలోనే భట్టి విక్రమార్క ఆదేశాలతో సమీకృత పేట చెరువు పర్యాట కేంద్రంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో, సుందరీకంగా రూపాంతరం చెందుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టూరిజం ఏఈ నరేష్ కాంగ్రెస్ నాయకులు గంతాల లక్ష్మణరావు, గంగవరపు కృష్ణారావు,బండారు రామారావు, రాధాకృష్ణ,సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# భూముల పరిరక్షణ సమితి నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా గంటీల వెంకటేష్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్ర భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన గంటీల వెంకటేష్ మంగళవారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా గంటీల వెంకటేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన భూముల పరిరక్షణ సమితి చైర్మన్ పల్లపు విజయ్, రాష్ట్ర అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్యకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంటీల వెంకటేష్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ ఈశ్వర్



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం టిడిపిక్యాంప్ కార్యాలయం తేటగుంటలో కుమ్మరి వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న శాలివాహన కులస్తుల వృత్తి పరమైన సమస్యలను పరిష్కరిస్తామని తెలుగుదేశంపార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు చెప్పారు. జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ పి. ఈశ్వర్ ఇవాళ తేటగుంట క్యాంప్ కార్యాలయంలో పోలిట్ బ్యూరో సభ్యులు యనమలను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.ఈసందర్భంగా కుమ్మరి వృత్తి జీవనాధారం గా ఉన్న శాలివాహనులు ఎదుర్కొంటున్న మట్టి ఇతర సమస్యలను యనమల దృష్టికి తీసుకెళ్ళారు.దీనిపై సానుకూలంగా స్పందించిన యనమల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయమై ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మలతో కూడ మాట్లాడారు.ఈకార్యక్రమంలో ఫెడరేషన్ డైరెక్టర్ భామా బత్తుల సత్యనారాయణ ,,, శాలివాహన స్థానిక నాయకుడు అమలాపురపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ , ఖమ్మం .



**అక్షర విజేత ఖమ్మం:-** ఆన్లైన్ లో పార్ట్ టైమ్ జాబ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 30 లక్షలు రూపాయలు మోసం చేసిన కేసులో ఒక్కరినీ ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు మహారాష్ట్ర లో ని ఔరంగబాద్ జిల్లా ఛత్రపతి శంబాజీ నగర్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లా వెంసూర్ మండలం కి చెందిన ప్రవైట్ ఉద్యోగి కి టెలిగ్రామ్ ద్వారా పరిచయం అయి ఆన్లైన్ లో పార్ట్ టైమ్ జాబ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి టెలీ గ్రామ్ మరియు వాట్సప్ ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను " 5" లక్షల రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్ అయిన రవీంద్ర లక్ష్మణ్ రావు జారస్, వయస్సు 40 సం. అతనిని గుర్తించి మహారాష్ట్ర లో ని ఔరంగబాద్ జిల్లా ,కేశర్సింగ్ పుర , కోకాన్వాడీ ఛత్రపతి శంబాజీ నగర్ లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సి ఎచ్.ఆ ర్.వి. ఫణిందర్ ని మరియు అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్లు ఎస్ కె. యాసీన్ ,కె. నరేశ్, ఎస్సైలు కృష్ణ , విజయకుమార్, మరియు కానిస్టేబుల్స్ రాజేందర్ , సంతోష్ , మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి. సునీల్ దత్, ఐ పి ఎస్ అభినందించారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,!

## పులిమామిడి నవీన్ గుప్తా.!!

**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని బిఖ్య తాండ గ్రామపంచాయతీ పరిధిలోని సిత్య తాండాకు చెందిన మునావత్ రాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా రాములు కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల సహాయార్థం తన సొంత నిధుల నుండి 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం ఇదే తండాకు చెందిన ధనావత్ దస్సింగ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ధన్సింగ్ కుటుంబాన్ని పరామర్శించి తన సొంత నిధుల నుండి అంత్యక్రియల సహాయార్థం 5000 ఐదు వేల రూపాయలు

**ఆర్థిక సహాయం అందజేశారు.**



అనంతరం చిన్న గొట్టిముక్కుల గ్రామపంచాయతీకి చెందిన మన్నే సత్తయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా సత్తయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి సొంత నిధుల నుండి అంత్యక్రియల సహాయార్థం 5000 ఐదు వేల



రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఖ్యాతాండ, సిత్యాతాండ, మరియు చిన్న గొట్టిముక్కుల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# మాగంటి సునీత గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసిఆర్ బీఫామ్ అందజేత



**అక్షర విజేత గజ్వేల్ :** మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలోని ఫామ్ హౌస్ లో మాగంటి సునీత బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ తో భేటీ అయ్యారు. గతంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక పట్ల పార్టీ అధినేత కేసిఆర్ మాగంటి సునీత ను అభ్యర్థిగా ప్రకటించడం విధితమే. కాగా నేడు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసిఆర్ బీఫామ్ అందజేసి ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరపున 40 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరు అధిష్టానానికి కట్టుబడి ఉండాలని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పలువురు నేతలకు సూచించారు.

# డాక్టర్ సూరమోని సత్యనారాయణకు శుభాకాంక్షల వెల్లువ

## శాలువాలు, పూలదండలతో సత్కరించిన బిజెపి నాయకులు, జర్నలిస్టులు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణకు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీయూడబ్ల్యూజే (హెచ్ 143) అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సూరమోని సత్యనారాయణకు వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తన నివాసం వద్ద రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బూర దిలీప్ గౌడ్, ఉప్పరిగూడ బిజెపి సీనియర్ నాయకులు రామిడి మహేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, జర్నలిస్టులు ఆంజనేయులు, రాఘవేందర్, నరేందర్ రెడ్డిలు శాలువాలు, పూలమాలలతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# రిజర్వేషన్ల సాధన కోసం 18న బంద్ విజయవంతం చేయాలి

## బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు రజిత



**అక్షరవిజేత ,గణపురం :** గణపురం మండలంబీసీ జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన బంద్ ను విజయవంతం చేయాలని బీసీ రాజ్యాధికార సమితి జిల్లా మహిళా నాయకురాలు మేకల రజిత విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం కోసం బీసీ జెఎసి బంద్ తలపెట్టిందని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, ఆదేశాలతో రాష్ట్ర కమిటీ సభ్యులు వంగరవి యాదవ్ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రిజర్వేషన్ సాధన కోసం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.అన్ని బీసీ సంఘాలు సంయుక్తంగా జేఏసీ ఏర్పాటు చేసి 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు చేపట్టిన బంద్ కార్యక్రమాన్ని బిసి వర్గాలన్నీ తమ బాధ్యతగా భావించి విజయవంతం చేయాలని రజిత అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

## మున్నూరుకాపు సంఘము మండల అధ్యక్షుడు పుప్పాల దీపక్ పటేల్



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలంస్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి అని పుప్పాల దీపక్ పటేల్ కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం అగ్రకులాలకు మింగుడు పడడం లేదని ఈ సందర్భంగా మాట్లాడారు కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ కల్పించడంలో వెనుకడుగు వేస్తుందని తెలియజేశారు. ఈరోజు అన్ని పార్టీలలో ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీలు వాళ్ల పార్టీల జెండాలు మోస్తూ అధికారంలోకి ఈ ఓసీలను తీసుకొస్తున్నారని బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీల ఐక్యతతో రాజ్యాధికారం వైపు ప్రయాణం సాగిస్తారని ఆలోచనతోనే ఇవాళ స్థానిక సంస్థ లలో బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం పట్ల నిర్లక్ష్యంగా పార్టీల వ్యవరిస్తున్నాయని స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నాలు చేస్తామని తెలిపారు.

# అంధకారంలో మగ్గుతున్న గ్రామానికి వెలుగులు నింపిన మానవతావాది.. వెంకట్రామయ్య



**అక్షర విజేత ఎర్రుపాలెం :** గ్రామాలలో సర్పంచులు వ్యవస్థ లేక అస్తవ్యస్తమైన ఊర్లో కరెంటు వేతలు అంత ఇంత కాదు. అంధకారంలో మగ్గుతున్న తమ గ్రామాన్ని వెలుగులు నింపాలని దృక్పథముతో తమ దాతృత్వాన్ని,ఉదార స్వభావాన్ని చాటుకున్నారు స్థానిక గ్రామ టిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల వెంకట్రామయ్య. ఎర్రుపాలెం మండలం పరిధిలోని మారుమూల గ్రామమైన నరసింహాపురం పంచాయతీలో గత కొన్ని రోజులుగా వీధిలైట్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితులను చూసి చలించి తన సొంత డబ్బులతో సుమారు పదివేల రూపాయల విలువగల గల కరెంటు బల్బులు, వైర్లు,వాలర్లు పంచాయతీ గ్రామ కార్యదర్శి కి మంగళవారం నాయకుల సమక్షంలో అందజేయటం జరిగింది. మానవత్వంతో ముందుకొచ్చి గ్రామంలో నెలకొన్న వీధిలైట్ల సమస్యను పరిష్కరించినందుకు గాను నరసింహాపురం గ్రామ ప్రజలు, కార్యదర్శి ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కాలేశ్వరరావు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# 25వ డివిజన్లో ఓట్ సోర్ గద్దె చోడ్ సంతకాల సేకరణ కార్యక్రమం



**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి. తుమ్మల నాగేశ్వరరావు మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు. తుమ్మల యుగంధర్ నిర్వహించిన ఓట్ చోర్ గద్దీ చోడ్ కార్యక్రమంలో 25వ డివిజన్ లో సేకరించిన సంతకాల పత్రాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కి అందచేస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహారావు మరియు 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి పూర్ణ , ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో తమ వంతు అద్భుతమయిన కృషి అందించిన డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.

# ఉత్కృష్ట అవార్డుకు హెూంగార్డు మూలి కృష్ణ ఎంపిక.

## డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అతి సామాన్య కుటుంబంలో పుట్టిన రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కురుమిద్ద గ్రామానికి చెందిన మూలి కృష్ణ చిన్న వయసులోనే పోలీస్ హెూంగార్డు వృత్తిలో చేరి శాంతి భద్రతల పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించారు. వృత్తిని ఆరాధ్య దైవంగా భావించిన మూలి కృష్ణ విధుల్లో ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ద్వారా ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారం అందజేసింది. ఈ పురస్కారం మెడల్ ను తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం మూలి కృష్ణకు అందజేసి అభినందించారు. ప్రజలకు సేవలందిస్తున్న యావత్ పోలీస్ లోకానికి హెూంగార్డు మూలి కృష్ణ స్వీకరించిన అవార్డు ఆదర్శం కాగలదని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో విధుల్లో చాకచక్యంగా వ్యవహరించినందున ఈ పురస్కారం లభించిందని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ కురుమిద్ద గ్రామ ప్రజలతో పాటు, స్నేహితులు, బంధువులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి వృత్తిలో ప్రతిభ కనబరుస్తూ, సుదీర్ఘ కాలంగా హెూంగార్డుగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ అందరికీ కృష్ణ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వం తన వృత్తి సేవలను గుర్తించి అందించిన పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని మూలి కృష్ణ చెప్పారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం తాము ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉత్కృష్ట పథకం అందిస్తున్నందుకు పోలీస్ శాఖ ఉన్నత అధికారులకు మూలి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# వారం రోజుల్లో మూడు చక్రాల బ్యాటరీ బండి ఇస్తా

## వికలాంగుడికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓ వృద్ధ వికలాంగుడు మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, కలిసి తన దయనీయ పరిస్థితులను వివరించి సహాయం కోరగా సానుకూలంగా స్పందించి వారం రోజుల్లో బ్యాటరీ తో నడిచే మూడు చక్రాల వాహనాన్ని ఇస్తానని మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ,మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపుకే యాదవులు అంత కృషి చేద్దాం

## అభివాదం చేస్తున్న యాదవ్ నాయకులు



**అక్షర విజేత ఖమ్మం 3 టౌన్:-** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ను అత్యధిక సంఖ్యలో ఓటు వేసి గెలిపించుకోవాలని ఖమ్మం నియోజకవర్గ యాదవ బంధుమిత్రులు ఆత్మీయ సభను త్రీ టౌన్ వర్త సంఘం భవనంలో నిర్వహించారు . ఈ సందర్భంగా 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ యాదవ్ , బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జల్లెల శ్రీనివాస్ యాదవ్ , చెవుల శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ యాదవులంతా ఐక్యమత్తంగా ఉండి ఆర్థికంగా , రాజకీయంగా , సామాజికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు . మన యాదవ బిడ్డలను గెలిపించుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని అన్నారు . ఎంతో గొప్ప చరిత్ర కలిగిన యాదవులు దేనికి నోచుకోకుండా మరుగున పడ్డారని ఎవరికి వారే యమునా తీరుగా ఉన్నారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి సంగతీతం (ఏకం) కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య యాదవ్ , వైరా మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మ రోశయ్య యాదవ్ , వల్లూరి తిరుపతిరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# అన్ని కాలనీల సమస్యలను పరిష్కారిస్తాం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

## మాజీ కార్పొరేటర్ల పెత్తనంపై కె ఎల్ ఆర్ ఆగ్రహం

## సప్తగిరి కాలనీకి త్వరలో రోడ్లు, డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట కార్పొరేషన్ లో మాజీ కార్పొరేటర్లు ఇంకా పెత్తనం చెలాయించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో శ్రీ సప్తగిరి కాలనీ వాసులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్, గుడికి దారి గురించి చర్చించారు. సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ సహా ఇతర అధికారులను కేఎల్ఆర్, కోరారు. ఏ సమస్యలు ఉన్నా. అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కాలనీవాసులకు కేఎల్ఆర్, సూచించారు. మాజీ కార్పొరేటర్ల పెత్తనం, వసూళ్లు చేస్తే పోలీసులు, అధికారులకు కంప్లైట్ చేయాలని కేఎల్ఆర్ ,చెప్పారు. త్వరలోనే సప్తగిరి కాలనీని సందర్శించి సమస్యలు తెలుసుకుంటానని కిచ్చెన్నగారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సప్తగిరి కాలనీ వాసులు సహా బడంగ్ పేట కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత విజయానికి కృషి చేయండి

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రావు పిలుపు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించేందుకు శక్తికి మించి పనిచేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రావు సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ఏడు బూతుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో సూచించారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు గులబీ జెండా ఎగిరేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ హయంలో, మాజీ సీఎం కేసీఆర్ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. మరోవైపు అధికార కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఎలా వైఫల్యం చెందిందో ఓటర్ల ముందు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్, కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, ఎర్రగడ్డ డివిజన్ సెక్రెటరీ షరీఫ్ బాయ్, అజీమ్ భాయ్, 119 డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్ సెక్రెటరీ హరినాథ్,పోచయ్య, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న మురికి కాలువ

## స్పందించని పంచాయతీ కార్యదర్శి!!



**అక్షర విజేత , శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని గంగాయిపల్లి గ్రామం ఎస్ సి కాలనిలో డ్రైనేజి నిండి రోడ్డు మీదకు వస్తున్నాయని వాసన భరించలేకపోతున్నామని ఈ సమస్య పరిష్కరించమని పంచాయతీ కార్యదర్శి కి ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవటం లేదని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ కార్యదర్శి డ్రైనేజ్ సమస్యను తీర్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి భరత్ చంద్రకు ఇవ్వాలి

ఏఐసిసి పరిశీలకుడుమహేంద్రన్ కు పలువురు

కాంగ్రెస్ నేతలు వినతి.





**అక్షర విజేత ఖమ్మం :** గత ఇరవైఏళ్ళు పైగా కాంగ్రెస్ పార్టీ అబివృద్ధికి కృషి చేస్తున్న మాదిగల ప్రతినిధి భరత్ చంద్రను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గా నియమించాలని ఏఐసిసి పరిశీలకుడు మహేంద్రన్ కు పలువురు కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈమెరకుసోమవారంఖమ్మంరూరల్ మండలం మారెమ్మ గుడి సమీపంలో జరిగిన ఏబ్లాకుకాంగ్రెస్ కార్యకర్తలు సమావేశంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు.కత్తులశాంతయ్య తర్వాత గడచిన 40ఏళ్ళుగా డిసిసి అధ్యక్షుడుగా మాదిగలకు అవకాశం ఇవ్వలేదని పేర్కొన్నారు.డిసిసి అధ్యక్ష బాధ్యతలు చేపట్టగల అనుభవం,అన్నిఅర్హతలు భరత్ చంద్రకు ఉన్నాయని తెలిపారు.భరత్ చంద్ర 2002నుండి జర్నలిస్టు గా సామాజికసేవాచేశారు.2004నుండి2006వరకు యువజన కాంగ్రెస్ లో క్రియాశీలకంగాపనిచేశారని,2009నుండిడిసిసి యస్సి సెల్ చైర్మన్ గా బాధ్యతలునిర్వహించారు.2010-14వరకు తెలంగాణా ఉద్యమం లో క్రియాశీలకంగా పనిచేశారని, వైయస్ఆర్ పార్టీ అధికార ప్రతినిధి గా సైతం బాధ్యతలు నిర్వర్తించారు. 2019లో హుస్నాబాద్ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికై 2024వరకు ప్రజాసేవ లో పాలుపంచుకున్నారు,2024లో మంత్రి గెలుపు కోసం క్రియాశీలకంగా పనిచేసినట్లు వారు పేర్కొన్నారు.అంతేకాక జవహర్ బాలమంచ్ జిల్లా అధ్యక్షుడు గాసైతంప్రస్థుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారని వారు పేర్కొన్నారు.గత నలభై ఏళ్ళుగా సమాజంలో అట్టడుగు వర్గం అయిన మాదిగలకు డిసిసి పీఠం అందలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు.జిల్లాకాంగ్రెస్ కు నూతన జవసత్వాలు అందించగల శక్తి, యుక్తులు భరత్ చంద్రకు ఉన్నాయని వారు తెలిపారు.డిసిసి పీఠం పై మాదిగ బిడ్డ భరత్ చంద్రను కూర్చో బెట్టడం ద్వారా ప్రజలకు మంచి సంకేతాలు వెళ్తాయి.కనుక భరత్ చంద్రకుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గా అవకాశం కల్పించాలని కోరారు. ఏఐసిసి పరిశీలకుడు మహేంద్రన్ కు వినతిపత్రం అందజేసిన వారిలో భరత్ చంద్రతోపాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు కందకూరి వెంకటనారాయణ,గుగ్గిళ్ళ అంబేద్కర్,చింతపల్లి రామయ్య,దాస్ మహారాజ్ తదితరులు విజ్ఞాపన బృందం లో ఉన్నారు.

# చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీ యజమానికి స్ట్రాంగ్ వార్నింగ్....








చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

రైతులకి నష్ట పరిహారం వారంలో చెల్లించాలి

లేదంటే ఫ్యాక్టరీ ముందు ఆందోళన చేస్తా

తాండూర్ పర్యటనలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

రాబోయే రోజుల్లో కేంద్ర రైల్వే శాఖ మంత్రిని నేనే..






**అక్షర విజేత, తాండూరు :** రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి లేదంటే ఫ్యాక్టరీ ముందు ఆందోళన చేస్తా తాండూర్ పర్యటనలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి వికారాబాద్ జిల్లా తాండూరు గత కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలో వరధ పోటెత్తింది. వరధ నీరు వల్ల పంటలు నాశనం అయ్యాయి. ఇండ్లలో కి వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఫ్యాక్టరీ రైల్వే ట్రాక్ బ్రిడ్జివల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు రైల్వే ట్రాక్ పై ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాలను చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి చేరడంతో మంగళవారం ఆయన సంగెంకలాన్ గ్రామాన్ని సందర్శించారు. పార్టీ నాయకులతో కలిసి, గ్రామస్తులతో కలిసి రైల్వే ట్రాక్ వద్దకు చేరుకున్నారు. వరధ కష్టాలు, పాడైన పంటల వివరాలను తెలుసుకున్నారు. చెట్టినాడ్ కర్మాగారం ప్రతినిధులతో కలిసి జరిగిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీ యజమానులు బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యం చేయడం వల్లనే వరధ కష్టాలు ఎదురయ్యాయని అన్నారు. ఫ్యాక్టరీ నుంచి నష్టపోయిన బాధితులకు పరిహారం ఇచ్చితీరాలన్నారు. వెంటనే ఫ్యాక్టరీ ఉన్నతాధికారులతో కూడా మాట్లాడారు. వారం రోజుల్లో బాధితులకు పరిహారం ఇవ్వకుండా ఫ్యాక్టరీని మూయించి వేస్తామని హెచ్చరించారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**రాబోయే రోజుల్లో నేనే రైల్వే మినిస్టర్ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

తాండూర్ పర్యటనలో భాగంగా మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు ఎంపీగా తాను మర్పల్లిలో ఇంటర్సిటీ రైలు ఆపేలా కృషి చేశాను. బషీరాబాద్ లో రాయలసీమ ఎక్స్ప్రెస్ ఆపిన రైల్వే బోర్డును కోరడం జరిగిందని చెప్పారు. కొద్ది వారాలలోనే హుబ్లీ ఎక్స్ప్రెస్ కూడా ఆపిన కృషి చేశానని అన్నారు గతంలో కాంగ్రెస్ హయాంలో ఉన్న రైల్వే శాఖ మంత్రి సమస్యలపై చొరవ చూపలేదని అన్నారు. రానున్న రోజుల్లో కానీ రైల్వే మినిస్టర్స్ అవుతానని అప్పుడు ఇక్కడ సమస్యలు అన్ని పరిష్కారం అన్నారు.అనంతరం గ్రామస్తులకు, రైతులకు మీకు న్యాయం చేసేలా చూస్తామని భరోసా అందించారు. ఎంపీ వెంట జిల్లా ఎన్నికల కన్వీనర్ బాలేశ్వర్ గుప్త, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, జిల్లాప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖాపురం ఆంజనేయులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# ట్యాంకు నిండగానే రహదారిపైకి నీరుబురద మయంగా మారిన రోడ్డు!

శాశ్వత చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్!!





**అక్షర విజేత, శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని రామాలయం వద్ద ఉన్న మంచినీటి ట్యాంకు నుండి నీరు రోడ్డుపైకి చేరి వృథా అవుతోంది. ట్యాంకు నిండగానే నీరు బయటకు పొంగిపడి, ఆ ప్రాంతం బురదమయంగా మారి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోంది. గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వృథా అవుతున్న నీటిని కోనేరులోకి లేదా డ్రైనేజీలోకి మళ్లించేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించాలి

విప్రో కంపెనీ ప్రోగ్రాం మేనేజర్ అర్చన ను కలిసిన ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు నడికుడ శివ



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల విప్రో కంపెనీ ప్రోగ్రాం మేనేజర్ అర్చన,ని కలిసిన మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ, కలిసి మహేశ్వరం మండలంలో ప్రతి ఒక్కఊరిలో హెల్త్ క్యాంప్ నిర్వచించాలని కంపెనీ ప్రోగ్రాం మేనేజర్ను కోరిన కార్మిక శాఖ అధ్యక్షుడు నడికుడశివ , గ్రామాలలో చాలా నిరుపేద కుటుంబాలు ఉన్నాయి, హెల్త్ క్యాంపు వాళ్ల పేదవారికి ఎంతగానో ఉపయోగపడుతుంది

# వేరుశనగ పంపిణీ పెద్దూరు రైతు వేదికలో




**అక్షర విజేత తెలకపల్లి :** రైతు వేదికలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మంగళవారం చేపడుతున్నటువంటి రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ అను పథకం ద్వారా 100% సబ్సిడీతో వేరుసెనగ కాయలను రైతులకు అందించు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం తెలకపల్లి మండలంలోని పెద్దూరు గ్రామ రైతు వేదిక నందు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యశ్వంత్ రావు పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి అర్హులైన రైతులకు వేరుశెనగ కాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి .నర్మద సింగల్ విండో సీఈవో ధర్మ వీరు వ్యవసాయ అధికారి నర్మద మాట్లాడుతూ తెలకపల్లి మండలంలో ఇప్పటివరకు వచ్చినటువంటి వేరుశనక్కాయల వివరాలు %ఖ%-1812 రకం 2602 బస్తాలు %+జీ+%- 32 రకం 3937 బస్తాలు ....మొత్తం 6750 కి గాను 6539 బస్తాలు రావడం జరిగింది. ఈరోజుకి 222 మంది గాను 391 క్వింటాల్సు వేరుశెనక్కాయలని రైతులకు అందించడం జరిగింది వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రజా ప్రతినిధులు , రైతులు పాల్గొనడం జరిగింది

# కాకరపల్లి గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం....

ఎంపీడీవో వెంకటనారాయణ.



**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కాకరపల్లి గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం మంగళవారం జరిగినది. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఇనుము మరియు సిమెంటు జిఎస్టి తగ్గింపు గురించి ప్రజలకు మరియు వర్తకులకు సమావేశం జరిగింది. ఇనుము మరియు సిమెంట్ లపై ఏ మేరకు జీఎస్టీ తగ్గింపు జరిగినదో డిసిటిఓ టి. మాధవి తెలిపారు.22బి09బి2025 తేదీ నుండి జీఎస్టీ తగ్గింపు దేశవ్యాప్తంగా అమలు జరుగుతుందని తెలిపారు. పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని ఎన్డీఏ( కూటమి) ప్రభుత్వము ప్రతి కుటుంబానికి 15 వేల రూపాయల వరకు ఆదా అవుతుందని, వ్యాపారస్తులకు అమ్మకాలు పెరుగుదల ఉంటుందని ఎంపీడీవో వెంకటనారాయణ తెలిపారు. తదుపరి సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ర్యాలీ జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటనారాయణ, ఈవోపీఆర్డి జయరాం, ఏపీవో రాజగోపాల్, సర్పంచ్ వెంకటేశ్వరరావు, కూటమి ప్రభుత్వం నాయకులు, వ్యాపారస్తులు, గ్రామ సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక పర్మిషన్ రద్దు చేయాలి

కోరుతూ

నవాంధ్గి గ్రామస్తులు తహసిల్దార్ కు వినతి పత్రం



**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలం నవాంధ్గి కాగ్న నుండి ప్రభుత్వ పనులకు, ఇందిరమ్మ ఇండ్లకు, ఇసుక తీసుకు వెళ్లడానికి పర్మిషన్ ఇవ్వకూడదని, ఇక్కడ గత పది సంవత్సరాల నుండి ఇరిగేషన్ ప్రాజెక్టు ఉంది ఇక్కడ పర్మిషన్ ఇస్తే ఇష్టం వచ్చినట్లు ఇస్కాన్ తోడేస్తున్నారు కాబట్టిన వాంధ్గి గ్రామస్తులు మంగళవారం రోజు తహసిల్దార్ కి ఇసుక పర్మిషన్ ఇవ్వదని వినపత్రం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీనివాసరెడ్డి, గోపాల్, మొగులప్ప, ప్రతాపరెడ్డి, గ్రామ పెద్దలు,గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో 5 కుటుంబాలకు రూ.

2.25 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

నక్కపల్లి ఉపమాక రాజయ్యపేట దేవవరం డొంకాడ గ్రామాల

లబ్ధిదారులకు

చెక్కులు అందజేసిన మండల టిడిపి నేతలు






**అక్షర విజేత నక్కపల్లి :** మండలంలోని 5 గ్రామాలకు చెందిన 5 బాధిత కుటుంబాల లబ్ధిదారులకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సిఫారసు మేరకు రూ.2.25 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయ్యాయి.మండల కేంద్రం నక్కపల్లి ఉపమాక, రాజయ్యపేట,దేవవరం డొంకాడ గ్రామాలలోని లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను మండల టిడిపి అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకుల సమక్షంలో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి,వెలగా శ్రీను,దార్ల కృష్ణ, జిల్లా మత్స్యకార నాయకులు గోసల తాతారావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నానేపల్లి రాఘవ,నెల్లిపూడి, అమలాపురం సర్పంచ్ లు సురేష్ రాజు, శంకర్రావు,ఆ పార్టీ నాయకులు అప్పలరాజు,కొప్పిశెట్టి వాసు,కొంకిపూడి దొరబాబు,కొప్పిశెట్టి జగదీశ్వర రావు, పీక్కి కొర్లయ్య తదితరు లు పాల్గొన్నారు.

# వికలాంగుడి పై దాడికి పాల్పడిన వారిపై వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి

రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు కాళ్ల జంగయ్య



**అక్షర విజేత. తాండూరు :** వికలాంగుడు పై దాడి చేసిన బోయ వెంకటయ్యను వెంటనే అరెస్టు చేయాలని నిరసిస్తూ పోలీస్ స్టేషన్ కార్యాలయం ముందు వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది ఈ సందర్భంలో కాళ్ల జంగయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన రాజు గౌడ్ వికలాంగుడని ఇంటి పైకి వచ్చి ఇష్టానుసారంగా బూతులు తిడుతూ రాజు గౌడ్ పై చేయి చేసుకోవడం భార్యకు అనరాని మాటలని భార్య చాతిపై గత నెల 30న బోయ వెంకటయ్య కొట్టడం జరిగింది అన్నారు. అదే రాత్రి 100కు డయల్ చేశారు స్పందన లేకపోవడంతో అర్ధరాత్రి పోలీస్ స్టేషన్కు వచ్చి వికలాంగుడైన రాజు గౌడ్ ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని బోయ వెంకటయ్య ఫిర్యాదు చేస్తే రాజు పై కేసు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాజు గౌడ్ భార్య అర్చన జుట్టు పట్టుకొని కొట్టిన వ్యక్తిపై ఎస్సై కేసు చేయకుండా వికలాంగుడైన రాజు గౌడ్ పై అతని భార్యపై దాడి చేసిన బోయ వెంకట్ పై కేసు నమోదు చేయాలని బోయ వెంకటయ్య మరియు అతని కుటుంబం నుండి రాజు గౌడ్ భార్య పిల్లలపై తన కుటుంబం పై ప్రాణాన్ని ఉందని ఎవరికి ఏం జరిగినా బోయ వెంకటయ్య బాధ్యుడని వెల్లడించారు. ఇట్టి కేసుపై ఎస్సై చేస్తున్న నిర్లక్ష్యపు వ్యవహార శాలిపై ఎస్పీకి,డీజీపీకి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ ప్రచార కార్యదర్శి వల్ల రాజు విజయ్ కుమార్ కార్యదర్శి, నాగార్జున, శ్రీనివాస్ చారి, మండల అధ్యక్షులు ద్యావరి నర్సింలు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు విహెచ్పిఎస్ వికారాబాద్ జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్ర గౌడ్ ఎస్ రవికుమార్, శివకుమార్, సాయిలు ,రాములు, మహిళా అధ్యక్షురాలు జర్నమ్మ,

# మానసిక ఆరోగ్యము,పొగాకు ఉత్పత్తులపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్






**అక్షర విజేత, కమలాపూర్ :** కమలాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే గర్ల్స్ స్కూల్ మరియు కేరళ పాఠశాలలో నిర్వహించిన మానసిక ఆరోగ్యము, మాదకద్రవ్యాల గురించి డాక్టర్ కూచనపల్లి ప్రహసిత్ సైకియాట్రిస్ట్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ ప్రహసిత్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎక్కువగా పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిలకు గురికాకుండా ఉండాలని అన్నారు.అలాగే ఒక ప్రణాళిక బద్ధంగా సబ్జెక్టుల వారిగా పరీక్షలకు ప్రిపేర్ కావాలి అన్నారు, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష సాధన దిశగా కృషి చేయాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్య చెప్పుకోవడానికి వెనకాడకూడదని సూచించారు. అలాగే నిద్రలేమి, చదువు పట్ల టెన్షన్, ఆహారపు విధానాలలో మార్పులు, నిరంతరము విచారం వంటి వాటివల్ల మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు, అలాగే పరీక్షలలో పాస్ అవుతామా, ఫెయిల్ అవుతామా అని భయపడకుండా పట్టుదలతో చదవాలని సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని సూచించారు. ఎవరికైనా భయం ఆందోళన కలిగిన ఏమీ అయినా ఆత్మహత్య ఆలోచన అనిపించిన 14416 టెలి మానస్ కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ (3.0)లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు చుట్ట, బీడీ,సిగరెట్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ప్రతి పాఠశాల 100 గజాల దూరంలో పొగాకు సంబంధించిన ఉత్పత్తులు అమ్మకూడదని సూచించారు. పొగాకు,డ్రగ్ రహిత సమాజం కోసం విద్యార్థిని విద్యార్థులు పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎం జె పి గర్ల్స్ ప్రిన్సిపాల్ సౌజన్య, కేరళ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవేందర్, హెచ్ ఈ ఓ రవీందర్, సోషల్ వర్కర్ నరేష్ విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రణవ్ ఆదేశాలతో మృతిని కుటుంబాలకు బియ్యం పంపిణీ





**అక్షర విజేత, కమలాపూర్ :** హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితలప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కమలాపూర్ లోని జక్కు బాలగౌడ్ మరణించగా అతని కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని వితరణగా ఇచ్చారు అదేవిధంగా మరి పెల్లి గ్రామానికి చెందిన కీసర రాములు ముదిరాజ్ మరణించగా వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ సందర్భంగా కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి మాట్లాడుతూ కష్టకాలంలో ఎవరు ఉన్నా ఆదుకునే మంచి మనసు ఉన్న నాయకుడు ప్రణవ్ బాబు అని బొడితల రాజేశ్వరరావు వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రాజకీయాల్లో కి వచ్చిన ప్రణవ్ బాబు పేద ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక విధాలుగా సహాయం చేయటం జరిగిందని నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చేందుకే రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఏ కష్టాలు వచ్చినా కూడా ఏ సమయంలోనైనా తన తలుపు తడితే సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటాడని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ యూత్ అధ్యక్షుడు పోడేటి బిక్షపతి ఆకునూరి సాంబయ్య మరి పెల్లి కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ చంద్రమౌళి గూడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు రవీందర్ మార్కా అశోక్ తదితరులు పాల్గొన్నారు..

# మాసాయిపేటలో మలిదశ ఉద్యమకారుల సమావేశం



**అక్షర విజేత మాసాయి :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం మాసాయిపేట మండల కేంద్రంలో మలిదశ ఉద్యమకారుల సమావేశం ఉద్యమకారుల బడుగు బలహీన వర్గాలు సమీక్షగా కలిసికట్టుగా పదునైన మెట్టుగా తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాటం చేసి సాధించుకున్నరు. కానీ తెలంగాణ రాష్ట్రము వచ్చాక ఎలాంటి పథకాలకు నోచుకోకపోవడం చాలా బాధాకరం ఇట్టి విషయమై ఈరోజు మలిదశ ఉద్యమకారులు ఒక తాటిపైకి వచ్చి తన సమస్యలను ఆవేదనలను తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు వేముల యాదగిరి తో మలిదశ ఉద్యమకారులు అందరూ కలిసి అప్పటి ఉద్యమంలో పనిచేసిన సందర్భలను చర్చించుకున్నారు.

# పిల్లల పత్తి చేలకు తీసుకువెళ్తే కేసులు నమోదు చేస్తాం

8 వాహనాలలో పత్తి చేలకు తరలిస్తుండ గా 22 మంది పిల్లల విముక్తి

తెలకపల్లి ఎస్సై నరేష్



**అక్షర విజేత తెలకపల్లి, :** బడి ఈడు కలిగిన పిల్లలు పాఠశాలలో ఉండాలి తప్ప పత్తి చేలలో ఉండరాదని తెలకపల్లి ఎస్సై నరేష్. అన్నారు. మంగళవారం తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామ సమీపంలో వాహనాలలో పిల్లలను తరలిస్తుండగా జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, చైల్డ్ హెల్ప్ లైన్, కోనేరు స్వచ్ఛంద సంస్థ, ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నరేష్ మాట్లాడుతూ , విద్యార్థులను పత్తి చేలకు తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు పాఠశాలలో ఉండాలి తప్ప పత్తి చేలలో ఉండరాదని , వారి యొక్క బంగారు బాల్యం తుంచి వెయ్యరాదు, నేటి బాలలే రేపటి పౌరులు గా ఎదగాల్సిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. అనంతరం కొల్లాపూర్ మండలం మొల్ల చింతలపల్లి, నార్లాపూర్, ముక్కిడి గుండం, పెద్ద కొత్తపల్లి మండలం సాతాపూర్, లింగాల మండలం అంబటిపల్లి గ్రామాలలో బడి మధ్యలో మానివేసిన, మరియు స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు ప్రైవేటు 8 బుల్లోరా వాహనాలలో 22 మంది పిల్లలను పత్తి చేలకు తరలిస్తుండగా గౌరెడ్డిపల్లి గ్రామ సమీపంలో వాహనదారులకు విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారి వారి పాఠశాలలకు పంపించడం జరిగింది, అదేవిధంగా వాహనదారులు పిల్లలను అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ ఎస్సై నరేష్. విద్యాశాఖ మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి. డి సి పి యు, యూనిట్ డి సి పి ఓ శ్రీశైలం, మధుబాబు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ ప్రమీల. కోనేరు ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు ఏరియా కోఆర్డినేటర్లు శ్రీనివాస్ యాదవ్ ,జాకీర్ హుస్సేన్, కల్పన , తెలకపల్లి పోలీస్ కానిస్టేబుల్ వెంకటేష్, శ్రీను, తదితరులు ఉన్నారు.

# రీ సర్వేకు సహకరించండి

డివిజనల్ సర్వే అధికారి రామకృష్ణ



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా తాడేపల్లి గూడెం రెవెన్యూ డివిజన్ లోని ఇరగవరం మండలం కండ్రిగ, రేలంగి, పెంటపాడు మండలం బి కొండేపాడు, తాడేవిగూడెం మండలం తాడేపల్లి గ్రామాలలో రీ సర్వే నిర్వహిస్తున్నామని దీనికి రైతులు సహకరించాలని రెవెన్యూ డివిజనల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారి రౌతు రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియలో రైతుల భూముల వివరాలు రికార్డు చేయడానికి కొత్తగా ఎల్ పి నెంబర్లు ఇవ్వటానికి, అడంగల్ లో పేర్లు మార్పు చేయడానికి సర్వే బృందాలు గ్రామాలలో పర్యటిస్తారని ఆయన చెప్పారు. ఈ బృందానికి రైతులందరూ సేకరించాలని ఆయన కోరారు. రైతుల పేర్లు అడంగల్ లో లేకపోతే వెంటనే దరఖాస్తు పెట్టుకోవాలని, రీ సర్వే కార్యక్రమాలకి రైతులు హాజరై సహకరిస్తేభూమి వివరాలు సక్రమంగా నమోదు చేయవచ్చు అన్నారు. రైతులు రికార్డులతో హాజరు అవ్వాలని మీకు నోటీసు వచ్చిందా లేదా సచివాలయంలో సర్వేయారు , గ్రామ రెవెన్యూ అధికారులకు తెలపాలని ఆయన కోరారు.

# జీఎస్టీ తగ్గింపు చారిత్రాత్మకం



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వస్తు సేవల పన్నులు ( జీఎస్టీ ) తగ్గించడం చారిత్రాత్మకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. దేశంలోని ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనకరమణి అన్నారు.ప్రభుత్వ ఆదేశాలమేరకు తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ భవన%శీ%లో మంగళవారం సాయంత్రం తాడేపల్లిగూడెం ఎంపీ డి ఓ చంద్రశేఖర్ అధ్యక్షతన వస్తు సేవలపన్నులు (జి ఎస్ టి ) అవగాహన సదస్సు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ లు జీఎస్టీ పై సమీక్షించి ఆగస్టు 15వ తేదీన ప్రధాని ప్రసంగంలో ఇచ్చిన హామీ మేరకు జిఎస్టి స్లాబులను గురించి అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా జీఎస్టీని తగ్గించడం జరిగిందన్నారు. సామాన్య పేద కుటుంబం నుంచి వచ్చిన నరేంద్ర మోడీ గారికి పేదల కష్టాలు తెలుసునన్నారు. జీఎస్టీ అంటే పన్ను కట్టడమే కాదని దేశాభివృద్ధికి దోహదపడటం అని అన్నారు. అధికారులతో పాటు రాజకీయ నాయకులు జీఎస్టీ తగ్గింపు పై చేకూరిన ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజెప్పాలని పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం ప్రత్యేక అధికారి జీవీకే మల్లికార్జునరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా జీఎస్టీ ని నరేంద్ర మోడీ నాయకత్వం లోని ప్రభుత్వం తగ్గించడం హర్షణీయమన్నారు. దీనికి మద్దతు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చే ఈ అంశం గురించి విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ కు రాష్ట్రస్థాయిలో మంచి పేరు ఉందని, నిత్యవసర వస్తువులు సంబంధించి విజిలెన్స్ దాడులు అధికంగా జరగడంతో ఇక్కడ చాంబర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించడంతో రాష్ట్ర ప్రభుత్వం దీనిపై సానుకూల నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ ఈతకోట భీమశంకర్ రావు (తాతాజీ ) మాట్లాడుతూ గతంలో 14 రకాల పన్ను లు ఉండేవని, ఇది వ్యాపారులకు ప్రజలకు కష్టతరంగా ఉండేది అన్నారు. అనంతరం ఈ పన్ను విధానాన్ని వేట్ గా మార్చి కొనసాగించారన్నారు. ప్రధాని అధికారం చేపట్టిన తర్వాత పన్నుల విధానాన్ని సమూలంగా సమీక్షించి దేశవ్యాప్తంగా ఒకే విధమైన వస్తు సేవల పన్నులను జిఎస్టి విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రజల ప్రయోజనార్ధం కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ తో కలిసి సమీక్షించి జిఎస్టి పన్నుల స్లాబులను కుదించి పన్ను శాతాన్ని తగ్గించడంతో దేశవ్యాప్తంగా నిత్యవసర వస్తువులతో పాటు వినియోగ వస్తువులు కార్లు ఏసీలు వంటి వాటిపై కూడా పన్ను భారం తగ్గింది అన్నారు. జీఎస్టీ తగ్గుదల గురించి ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. జీఎస్టీ సహాయ కమిషనర్ డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జిఎస్టి పన్నుల స్లాబులను కుదించి ప్రజలకు ఉపయోగపడేలా పన్ను భారాన్ని తగ్గించడం జరిగిందన్నారు. తగ్గించినపన్ను స్లాబుల వివరాలను ఆయన తెలియజేశారు. బిజెపి జిల్లా నాయకుల గట్టిం మాణిక్యాల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తగ్గించిన వస్తు సేవల పన్నుల గురించి ప్రజలందరికీ అవగాహన అయ్యేలా తెలియజెప్పాలని అన్నారు. జీఎస్టీ తగ్గించిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ లకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ పన్నులు తగ్గింపు నిర్ణయం చారిత్రాత్మకమైనదన్నారు. దీనివల్ల ప్రతి పేద కుటుంబానికి 5 నుంచి 6000 రూపాయలు హాజరవుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వస్తు సేవల పనులను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమన్నారు. దీన్ని గ్రామ గ్రామాల్లోని ప్రజలు వద్దకు తీసుకెళ్లేందుకు సమిష్టి కృషి చేయాలి అన్నారు. జనసేన గూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ తగ్గింపు వల్ల సామాన్య పేద ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. తెలుగుదేశం పట్టిన అధ్యక్షులు 14 రాంపండు మాట్లాడుతూ జిఎస్టి తగ్గించి ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్నీవీసు విష్ణు మోహన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలకు దీపావళి కానుకగా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. విచ్చవసరాలు వస్తువులపై పన్ను భారం తగ్గించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వాన్ని దేనిని పేర్కొన్నారు. జీవిత బీమా సంస్థ తాడేపల్లిగూడెం బ్రాంచ్ సీనియర్ మేనేజర్ వై శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీమా పాలసీలపై జిఎస్టిని తగ్గించడంతో కోట్లాదిమంది పాలసీదారులకు ప్రయోజనం చేకూరింది అన్నారు. మరింతమంది జీవితబీమా, ఆరోగ్యబీమా పాలసీలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి రవి అగర్వాల్,రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభని మురళీమోహన్, జనసేన నాయకులు చాపల రమేష్ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణం...

శ్రీరామ్ సాగర్ రెండవ దశకు మాజీ పార్లమెంటు సభ్యులు కమ్యూనిస్టు నేత భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి.

మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు ఇతర దేనికి పెట్టిన మాకు అభ్యంతరం లేదు...

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** శ్రీరామ్ సాగర్ రెండవ దశ కు మాజీ పార్లమెంటు సభ్యులు కమ్యూనిస్టు నేత భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని, మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును ఇతర దేనికి పెట్టిన మాకు ఎలాంటి అభ్యంతరం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు జరిగాయని, ఆ పోరాటంలో మిర్యాలగూడ మాజీ పార్లమెంటు సభ్యుడిగా కమ్యూనిస్టు నాయకుడుగా ఉన్న భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ప్రాజెక్టు సాధన కోసం విశేష కృషి చేశారని అన్నారు. అధికారం ఉన్నదని నెపంతో కమ్యూనిస్టుల పోరాటాన్ని భీమ్ రెడ్డి నరసింహారెడ్డి త్యాగాన్ని విస్మరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి ఆలోచన గుర్తించకుండా ఈ ప్రాంత ప్రజల మనోభావాలను అర్థం చేసుకోకుండ ఏకపక్షంగా శ్రీరామ్ సాగర్ రెండవ దశకు మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడం సమంజసం కాదన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఎం, వామపక్షాలు దశాబ్దాలుగా పోరాటం చేశాయన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు పై పోరాడి ఒప్పించి మెప్పించి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ప్రగతి నగర్ వద్ద శంకుస్థాపన చేయించారని అన్నారు. తాను చనిపోయేంతవరకు గోదావరి జలాలు తాగుతానని పదే పదే బిఎన్ చెప్పేవాడన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పార్లమెంటులో, బయట అనేక ప్రజా పోరాటాలు దశాబ్దాల పాటు నిర్వహించామన్నారు. ఆ ప్రాజెక్టు సాధన కోసం భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, మల్లు వెంకట్ నరసింహారెడ్డి ఎన్నో దశాబ్దాలుగా పోరాటం చేయడం మూలంగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్టు ద్వారా తుంగతుర్తి,సూర్యాపేట ప్రాంతాలకు నీరు అందించాలని గుర్తు చేశారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా ఈ ప్రాంతం సస్యశ్యామలమై రైతులు సంతోషంతో వ్యవసాయాన్ని చేసుకుంటున్నారనిఅన్నారు. స్వర్గీయ భీమిరెడ్డి నరసింహారెడ్డి తాను ఎంపీగా ఉన్న సందర్భంలో అనేకసార్లు పార్లమెంటులో తన వాయిస్ ని వినిపించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం వామపక్షాలు ముఖ్యంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేయడం జరిగిందన్నారు. శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని దానికి నాయకత్వం వహించిన భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును నామకరణం చేయాలని కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెడతామని చెప్పి మోసం చేసిందన్నారు. గతంలో బి ఎన్ వర్ధంతి సందర్భంగా వివిధ వేదికలపై మాజీ మంత్రి జానారెడ్డి, ఇతర కాంగ్రెస్ పెద్దలు సైతం భీంరెడ్డి నరసింహారెడ్డి పేరు పెడతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇటీవల తుంగతుర్తి లో జరిగిన మాజీ మంత్రివర్యులురామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలనడం దురదృష్టకరమని విమర్శించారు. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును జిల్లాలో దేనికి పెట్టిన తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అలా కాకుండా ఎంతో పోరాట చరిత్ర కలిగిన శ్రీరాంసాగర్ రెండవ దశకు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడాన్ని జిల్లా ప్రజానికం వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ విషయమై పునర్ ఆలోచన చేసి ఇతర దేనికైనా మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెడితే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, జె.నరసింహారావు, మద్దెల జ్యోతి, ప్రజా సంఘాల నాయకులు ఎం రాంబాబు, మడ్డిఅంజిబాబు, షేక్ జహంగీర్, చిన్నపంగా నరసయ్య, కాసాని కిషోర్, ఉప్పుల రమేష్ పాల్గొన్నారు.

# పోషణ మాసోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

పోషణ మాసం కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి...

ఎమ్మెల్యే డా మురళీ నాయక్



**అక్షర విజేత కేసముద్రం :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రైతు వేదిక నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ పోషణ మాసం కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో పోషణ్ అభియాన్ పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం మరియు పోషకాహార లోపాలపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, తల్లిదండ్రులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పౌష్టిక ఆహారం లోపం వల్ల రక్త హీనత, జనన బరువు తగ్గుదల మొదలగు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని చెప్పారు. గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఎలాంటి పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని, ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఆహారంగా ఇవ్వాలని, తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహద పడతాయన్నారు. ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు, బాలింతలు, శిశువులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహార పదార్థాలను సమయానికి అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు మరియు హెల్త్ వర్కర్లకు సూచించారు. పోషకార లోపాలను అదిగమించడానికి అంగన్వాడీ వర్కర్లు మహిళలలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్లలో సిబ్బంది కొరత , మౌలిక సదుపాయల సమస్యలు గురించి తన దృష్టికి వచ్చిందని, త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐదు మంది గర్భిణీ మహిళలకు శ్రీమంతం వేడుక, చిన్నారులకు విద్యాభ్యాసం కార్యక్రమం నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్యే డా మురళీ నాయక్ ఆశీర్వచనాలు అందించి సంతోషాన్ని పంచారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శిరీష ఎమ్మార్వో వివేక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైద్య అధికారి నంది కిషోర్, వ్యవసాయ శాఖ అధికారి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, రావుల మురళీ, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో సమావేశాలను జయప్రదం చేయండి



ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమసుందర్



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) :** ఈనెల 17, 18 తేదీల్లో తాడేపల్లిగూడెంలో నిర్వహించే ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ పిలుపు ఇచ్చారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల నిర్వహణ ఏర్పాట్లు సమీక్షించేందుకు తాడేపల్లిగూడెం ఏరియా కార్యకర్తల సమావేశం మంగళవారం సిపాయిపేట లోని భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో జరిగింది. ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో రాష్ట్ర సమితి సమావేశాలు 25 సంవత్సరాల తర్వాత జరుగుతున్నాయని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి కార్యకర్తలు క్రమశిక్షణతో కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి సోమసుందర్ మాట్లాడుతూ ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వం రెండు రోజులపాటు రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కుంటున్న సమస్యలపై ఈ సమావేశాల్లో చర్చించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన పోరాటాలను రూపొందిస్తారని తెలిపారు. ఏరియా సమితి కార్యదర్శి మందలపర్తి హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కే .లక్ష్మీనారాయణ, కోశాధికారి అల్లం కుమారస్వామి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు , భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, మాట్లాడారు. వివిధ అనుబంధ సంఘాల నాయకులు మాదాసు సత్యనారాయణ, ఆంజనేయులు, జగన్నాథం, మేళం నాగేశ్వరరావు, ఆనంద్, ముత్యాలు, కుమారి, వెంకటలక్ష్మి, కొడమంచిలి చంద్రరావు, మార్లపూడి కాటమ రాజు, పిల్లంగోళ్ల మురళి, కోటం నాగేశ్వరరావు, జి.సత్యనారాయణ మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సమావేశం నిర్ణయించింది

# ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి మండల పరిధిలోని కదుకుంట్ల గ్రామంలో ఎస్ ఎస్ టి( సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్) అనే స్వచ్ఛంద సంస్థ, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో సమావేశం నిర్వహించి సంక్షేమ పథకాలు, సైబర్ భద్రతలపై కళాకారులతో కళాజాత కార్యక్రమం నిర్వహించి ఆటపాటలతో సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో స్టేట్ కోఆర్డినేటర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తప్పనిసరిగా తీసుకొని ఆర్థిక భద్రత పొందాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత వివరాలను ఎవరికి ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మోసపూరిత ప్రకటనలను నమ్మవద్దని సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజిబి బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శంకర్, జిల్లా కోఆర్డినేటర్ శేఖర్, గ్రామ మాజీ సర్పంచ్ బాలకృష్ణ, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు ప్రదీప్ కుమార్, ఆంజనేయులు, కళాకారులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్షుడు ఎవరైనా అందరం కలిసి పనిచేస్తాం

## ఏఐసీసీ అబ్జర్వర్ల నిర్ణయానికే కట్టుబడి ఉంటాం.

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిది :** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎంపికలో వనపర్తి జిల్లాకు అబ్జర్వర్లు నియమింపబడ్డ వ్యక్తుల నిర్ణయానికి కట్టుబడి అధ్యక్షుడు ఎవరిని ఎన్నుకున్న తాము కలిసికట్టుగా పని చేయనున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని దాక్ష లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సంఘతాన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి ఏఐసీసీ అబ్జర్వర్ నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్సీ అలీ ఖాన్, బొజ్జ సంధ్యారెడ్డి, కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ఎంతో చక్కటి పరిపాలన చేస్తుందని పేర్కొన్నారు. భారత్ జూడో యాత్రలో రాహుల్ గాంధీ గారు చేపట్టిన పాదయాత్ర ఫలితంగానే మేమెంత మాకెంత అనే నినాదంతో బిసి, ఎస్సి రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా అమలుపరచుతుందని ఎమ్మెల్యే తెలిపారులిబి డిసిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక ప్రజాస్వామ్యంగా ఉండాలని ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పరిగణంలోకి తీసుకొని సమర్థవంతుడైనటువంటి డిసిసి అధ్యక్షుని ఎన్నుకునేందుకు నేడు మానిలు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారాయణస్వామి గారిని కాంగ్రెస్ పార్టీ నియమించడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే తెలిపారులిబి సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో చిన్న చిన్న తగాదాలు ఉండడం సహజమేనని మనందరం వీటిని పరిగణలోకి తీసుకోకుండా రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి అవ్వడమే విజన్ గా ముందుకెళ్లాలని అందుకోసం అందరం కలిసికట్టుగా పని చేయాల్సి వస్తుందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారులిబి వనపర్తి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో నవంబర్ 30 కంటే ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాంగ్రెస్ వాదులకు మాత్రమే బీఫాంలో లభిస్తాయని అందుకు స్థానిక ఎమ్మెల్యేగా తాను రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ గారి చిన్నారెడ్డి గారు కలిసికట్టుగా పనిచేసే ప్రతి ఒక్కరికి బీఫాంలో అందించి గెలిపించుకుంటామని ఆయన అన్నారు.అక్షింతల పార్టీ అయిన బిజెపి ప్రజలను మోసం చేస్తుందని జీఎస్టీని తగ్గించామని చెప్పేవాళ్ళు గత ఎనిమిది సంవత్సరాలుగా దోచుకున్న డబ్బును ప్రజలందకు పెంచాలని ఆయన అన్నారు.కొందరు వ్యక్తులు వనపర్తి నియోజకవర్గంలో బాకీ కార్డులు పట్టుకుని తిరుగుతున్నారని వనపర్తి నియోజకవర్గ ప్రజలకు 450 కోట్ల రూపాయలు బాకీ పడ్డ నాయకులు నేడు బాకీ కార్డులు పట్టుకొని తిరగడం సిగ్గుచేటునే ఆయన అన్నారు.రానున్న ఎన్నికల్లో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీలో ఘన విజయం సాధించేలాగా అందరం కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, మహిళా అధ్యక్షురాలు శైలతా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కరాటేలో ప్రతిభ కనబర్చిన శ్రీ కస్తూరి టాలెంట్ స్కూల్







**అక్షర విజేత చిన్నంబావి :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఆదివారం శ్రీనివాస్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన షాటోఖాన్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలలో చిన్నంబావి మండల పరిధిలోని వెలగొండ గ్రామానికి చెందిన శ్రీ కస్తూరి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 8 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా 8 మంది ఎల్లో బెల్ట్ సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు పెబ్బేర్ ఎస్సై దివ్య రెడ్డి చేతుల మీదుగా బెల్ట్ అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో కరాటే మాస్టర్ ఎల్లస్వామికి పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం సన్మానం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి అనూష మాట్లాడుతూ.. నేటి సమాజంలో అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే ప్రతి విద్యార్థి స్వీయరక్షణ (కరాటే) లో మెలకువలు నేర్చుకోవడం చాలా ముఖ్యం అన్నారు. అలాగే మా పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని వారికి ఆసక్తి గల రంగాలలో ప్రోత్సహించడమే మా పాఠశాల లక్ష్యం అని అన్నారు ఆటపాటలు మరియు కరాటే లో ప్రావీణ్యం పొదడం వల్ల చదువులో ఏకాగ్రత, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుంది అని తెలిపారు. తల్లిదండ్రులు కుడా వారి పిల్లలను వారికి ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్ని హర్షం వ్యక్తం చేశారు.



# 42% బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలి

## సూర్యాపేట జిల్లా మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమం లు చేపట్టాలి.

## సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ధర్మబిక్షం భవనంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అన్ని రంగాలలో 42% బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో, శాసనమండలిలో అన్ని పార్టీల మద్దతుతో ఏకగ్రీవ తీర్మానం జరిపి 9 జీవో తీసి గవర్నర్ కి ఆమోదించడానికి పంపిన బిల్లుని ఆమోదించకుండా బిజెపి అడ్డుకోవడం దుర్మార్గం అని అన్నారు. చట్టసభల్లో ఆమోదించిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు రిజర్వేషన్ అమలు అయితే తమ రాజకీయ భవిష్యత్తుకే ప్రమాదం అని భావించి ప్రజల మధ్య డ్రామాలు ప్రదర్శించి బిల్లును ఆమోదించకుండా కోర్టుల ద్వారా అడ్డుకోవాలని ప్రయత్నిస్తే బీసీల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులంతా వారిపై ఉన్న నాయకత్వానికి భయపడి బీసీ 42% బిల్లుని అడ్డుకుంటే భవిష్యత్తు తరాలు



క్షమించారని ఆయన వెల్లడించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి వారి నాయకత్వంపై ఒత్తిడి తెచ్చి బిల్లును ఆమోదింప చేయాలని వారికి హితువు పలికారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లు 42%ను ఆమోదించాలని అన్ని మండల, కేంద్రాలల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే గురువారం జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి అన్ని వర్గాల బీసీ సంఘాలు మద్దతు తెలిపి ఈ




కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి భూరా వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతల మల్లేశ్వరి పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓట్ చోరీ వ్యతిరేక పోరాటం చేస్తున్న రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి బీంభారత్

**అక్షర విజేత, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** ప్రజాస్వామ్య పరిరక్షణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు,ఎన్నికల సంఘం అక్రమాలను ఎదిరించడం లో రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో నిలిచిన రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్కు ధన్యవాదాలు జ్యోతి బీమ్ భారత్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటు చోరీ వ్యతిరేక పోరాటం లో భాగంగా చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం 20000 వేల కు పైగా ప్రజల నుంచి సంతకాలలో సంతకాలను సేకరించి యావత్ తెలంగాణ లోనే ప్రథమ స్థానంలో నిలవడం. జిల్లా మహిళా కాంగ్రెస్ శ్రేణులు సాధించిన ఘనత అని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భారత్ తెలిపారు,ఈ విజయానికి కృషిచేసిన ప్రతి మహిళా కార్యకర్తలను, నాయకులను,ఆమె అభినందించారు కేంద్ర ఎన్నికల సంఘం అక్రమాలను దేశ ప్రజలకు వివరించి వారిని చైతన్య పరిచే కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ చేపట్టడం అందులో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొనడం, గర్వకారణమని తెలిపారు.



రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, గారి పిలుపు మేరకు వారిచ్చిన ప్రోత్సాహంతో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ బృందం వెళ్ళువెత్తిన, ఉత్సాహంతో చేపట్టిన ఈ సంతకాల సేకరణ లో భాగంగా ప్రతి గ్రామం నుంచి కనీసం 100 సంతకాలకు తగ్గకుండా సంతకాలు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి శ్రీమతి జ్యోతి బీమ్ భారత్, కృతజ్ఞతలు భవిష్యత్ ప్రజాస్వామ్య పరిరక్షణకు సుపరిపాలనకు మహిళా సాధికారికత పాటుబడి కృషి చేయడంలో మరి ముఖ్యంగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ చేపట్టిన అది కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తా మనీ అనే పత్రిక ముఖంగా తెలిపారు, ఈ విజయానికి నాతోపాటు సహాయ సహకారాలు అందించిన జిల్లా నాయకురాలు, నియోజకవర్గ అధ్యక్షురాలు బ్లాక్ మండల మున్సిపల్ అధ్యక్షురాలు. కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేసిన, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, శ్రీ జ్యోతి బీంభారత్,

# ములుగు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి

## సానుకూలంగా స్పందించిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిది** హైదరాబాద్ సచివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని సాగు నీటి ప్రాజెక్టులపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. సమావేశంలో ములుగు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై చర్చ జరిగింది. ములుగు జిల్లాలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని మంత్రి సీతక్క కోరారు. ఏటూరు నాగరం, మంగపేట మండలాల్లో గోదావరి నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను తక్షణం పూర్తి చేయాలని ఆమె సూచించారు. అలాగే రామప్ప సరస్సుపై పొట్లాపూర్ ఎత్తిపోతల పథకానికి పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామప్ప నుండి లక్న వరం వరకు దేవాదుల పైప్‌లైన్ పనులను ప్రారంభించాలని సీతక్క సూచించారు. ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలు అందేలా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని మంత్రి సీతక్క కోరారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ములుగు ప్రాంతంలోని పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్ట్‌ల పురోగతిపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.



# జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డితో భేటీ



**అక్షర విజేత షాద్నగర్ :** భేటీలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచార అంశాల మీద చర్చించిన నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అవలంభించాల్సిన అంశాలపై జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే దివంగత పి జనార్దన్ రెడ్డి తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి గారిని బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వారి నివాసంలో బేటీ అయ్యారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ భేటీలో పలు అంశాలపై చర్చించిన నేతలు...

# వీఐ వార్షిక ప్లాన్‌లో అన్‌లిమిటెడ్ డాటా



ప్రముఖ టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియా(వీఐ) తన కస్టమర్లకు శుభవార్తను అందించింది. వార్షిక రీచార్జి ప్లాన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ప్లాన్ల కింద అన్‌లిమిటెడ్ డాటాను అర్ధరాత్రి నుంచి మధ్యాహ్నం వరకు అందుకోవచ్చునని తెలిపింది. రూ. 3,599, రూ.3,699, రూ.3,799 ప్రీ-పెయిడ్ ప్లాన్లలో అర్ధరాత్రి 12 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు అన్‌లిమిటెడ్ డాటాతోపాటు మిగతా సమయంలో రోజువారి 2జీబీ డాటాను కూడా పొందవచ్చునని తెలిపింది. ఈ ప్రత్యేక ప్యాక్‌లు మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కేరళ, బెంగాల్, పంజాబ్, హార్యానా సర్కిళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు, సమీప భవిష్యత్తులో మిగతా సర్కిళ్లలో కూడా ఈ ప్లాన్‌ను ప్రవేశపెట్టనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

# స్టాక్ మార్కెట్లలో అదరగొట్టిన డీమార్ట్ 11 శాతం లాభంతో ముగిసిన షేర్..!



డీ-మార్ట్ పేరుతో రిటైల్ చైన్ నెట్‌వర్క్ నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్ మార్కెట్స్ శుక్రవారం స్టాక్ మార్కెట్లలో అదరగొట్టింది. 2024 డిసెంబర్ నెలతో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ ఆదాయం 17.5 శాతం సాధించినట్లు రిపోర్ట్ చేయడంతో డీ-మార్ట్ షేర్ 11 శాతానికి పైగా పెరిగింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో డీ-మార్ట్ షేర్ రూ.4,023.25ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్ లో 15.12 శాతం వృద్ధితో రూ.4,165 వరకూ దూసుకెళ్లింది. మరోవైపు ఎన్ఎస్ఈలోనూ 11 శాతం లబ్ధి పొంది రూ.4,011.90 వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 15.36శాతం పుంజుకుని రూ.4,165.90 వరకూ దూసుకెళ్లింది. బీఎస్ఈలో డీ-మార్ట్ షేర్లు 6.82 లక్షల షేర్లు, ఎన్ఎస్ఈలో 92.84 లక్షల షేర్లు ట్రేడయ్యాయి. 2024 డిసెంబర్ నెలాఖరుతో ముగిసిన త్రైమాసికంలో డీ-మార్ట్ 17.5 శాతం వృద్ధితో రూ.15,565.23 కోట్ల స్టాండలోన్ రెవెన్యూ సంపాదించింది. ఏడాది క్రితం 2023 డిసెంబర్ త్రైమాసికంలో రూ.13,247.33 కోట్ల ఆదాయం సముపార్జించింది. దేశవ్యాప్తంగా 387 డీ-మార్ట్ షేర్లు ఉన్నాయని అవెన్యూ సూపర్ మార్ట్స్ శుక్రవారం బీఎస్ఈ ఫైలింగ్‌లో తెలిపింది. డీ-మార్ట్‌లో బేసిక్, గృహ వినియోగ వస్తువులు, పర్సనల్ కేర్ వస్తువులు విక్రయిస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ-ఎన్సీఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో డీ-మార్ట్ స్టోర్లు విస్తరించి ఉన్నాయి. దీనికి రాధాకిషన్ దమానీ కుటుంబం ప్రమోటర్‌గా ఉంది.

# న్యూ ఇయర్ ఆఫర్.. ఈ కార్లపై హెూండా డిస్కౌంట్ గరిష్టంగా రూ.90 వేల వరకూ ధర తగ్గింపు..!



ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా కార్స్ నూతన సంవత్సర ఆఫర్ కింద తమ ఫ్లాగ్‌షిప్ కార్లపై భారీ డిస్కౌంట్లు ప్రకటించింది. జనవరి నుంచి ధరలు పెంచుతున్నట్లు ఇంతకుముందే వెల్లడించిన సంగతి తెలిసిందే. హెూండా ఎలివేట్ ఎస్‌యూవీ, హెూండా సిటీ, హెూండా హైబ్రీడ్ సెడాన్ కార్లపై రాయితీలు ప్రకటించింది. గరిష్టంగా రూ.90 వేల వరకూ డిస్కౌంట్‌లు ఆఫర్ చేసింది. ఈ నెలాఖరు వరకూ డిస్కౌంట్లు వర్తిస్తాయి. గత నెలలో మార్కెట్లో ఆవిష్కరించిన న్యూ జనరేషన్ అమేజ్ సబ్ కంపాక్ట్ సెడాన్ కారుపై డిస్కౌంట్ లేదు. కానీ పాత మోడల్ హెూండా అమేజ్ మీద డిస్కౌంట్ కొనసాగుతుంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి తన కార్లపై రెండు శాతం ధరలు పెంచుతామని ఇంతకు ముందే హెూండా కార్స్ ప్రకటించింది. ధరల పెంపును అధికారికంగా వెల్లడించలేదు. హెూండా ఎలివేట్, హెూండా సిటీ, హెూండా సిటీ హైబ్రీడ్ కార్లపై ధర పెరుగనున్నది. హెూండా సిటీ హైబ్రీడ్ సెడాన్ కారుపై గరిష్టంగా డిస్కౌంట్ అందిస్తోంది. క్యాష్ డిస్కౌంట్, లాయల్టీ, ఎక్స్ఛేంజ్ బెనిఫిట్ తదితర రూపాల్లో రూ.90 వేల వరకూ డిస్కౌంట్ లభిస్తుంది. స్కోడా స్లావియా, ఫోక్స్‌వ్యాగన్ విర్టస్, హ్యుండాయ్ వెర్నాలతో పోటీ పడుతున్న ఫిఫ్త్ జనరేషన్ సిటీ కారుపై రూ.73,300 డిస్కౌంట్ ఆఫర్ చేస్తోంది. హెూండా తన కంపాక్ట్ ఎస్‌యూవీ ఎలివేట్ కారు మీద రూ.86,000 డిస్కౌంట్ అందిస్తుంది. హ్యుండాయ్ క్రెటా, కియా సెల్టోస్, మారుతి సుజుకి గ్రాండ్ విటారా మోడల్ కార్లకు ఎలివేట్ పోటీనిస్తుంది. ఈ డిస్కౌంట్‌లో క్యాష్ డిస్కౌంట్, లాయల్టీ బెనిఫిట్ తదితరాలు ఉన్నాయి. ఇటీవల ఆవిష్కరించిన ఎలివేట్ అపెక్స్ ఎడిషన్ కారుపై రూ.45,000 డిస్కౌంట్ అందిస్తోంది. ఈ నెలాఖరులో ఎలివేట్ న్యూ బ్లాక్ ఎడిషన్ కారు ఆవిష్కరించనున్నది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com